# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | మంగళవారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 271 | ఆగస్టు 06, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## అమెరికాకు మీరే యువుపట్టు

### ఇక తెలంగాణకు రండి.. పెట్టుబడి పెట్టండి

- ఇక తెలంగాణకు రండి.. పెట్టుబడి పెట్టండి
- అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకొండి
- న్యూజెర్సీలో ప్రవాసులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ :**
రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అమెరికాలోని తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు పిలుపునిచ్చారు. న్యూజెర్సీలో ఆదివారం జరిగిన ప్రవాసుల ఆత్మీయ సమ్మేళానికి వేలాది మంది తరలివచ్చారు. ఈ సందర్భంగా దారిపొడవునా భారీ ర్యాలీతో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "తెలంగాణ మీ జన్మభూమి, మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుంది. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్ గా లభిస్తుంది..' అని ఎన్నారైలలో ఉత్సాహం నింపారు.

12 లో

## పారిస్ ఒలింపిక్స్ కు తెలంగాణ అధికార బృందం

హైదరాబాద్ : ప్యారిస్ లో జరుగుతున్న ఒలంపిక్స్ 2024 ను సందర్శించేందుకు తెలంగాణ అధికార బృందం ఈరోజు బయలుదేరింది.


సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి నేతృత్వమ్ లో ప్రభుత్వ సలహాదారులు( క్రీడలు) జితేందర్ రెడ్డి గారు, శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, వి సి & ఎండీ శ్రీమతి ఏ. సోనీ బాలాదేవి ఐఎఫ్ఎస్, శ్రీ ఎన్ .ప్రకాష్ రెడ్డి ఐపీఎస్, కేంద్ర మాజీ మంత్రి ఎస్ వేణుగోపాల చారి, మరియు ఎం రవీందర్ రెడ్డిలు ఈ బృందంలో ఉన్నారు. క్రీడా స్టేడియాల సందర్శన, ఒలంపిక్స్ పోటీలకు చేసిన ఏర్పాట్లు, భవిష్యత్తులో ఒలంపిక్స్ నిర్వహణకు ఉన్న అవకాశాల పరిశీలన, వివిధ దేశాలు క్రీడల్లో అభివృద్ధి సాధించడానికి అనుసరిస్తున్న విధానాలు, పతకాల పట్టికలో వివిధ దేశాలు ముందంజలో ఉండడానికి దోహదం చేస్తున్న కారణాలు పరిశీలించ దానికి తెలంగాణలో అత్యుత్తమ క్రీడా విధానాన్ని



తీసుకురావడానికి ఈ క్షేత్రస్థాయి పర్యటన చేయాలని ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది. ఈ పర్యటన ద్వారా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశిస్తున్న క్రీడల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఉపయోగపడేటట్లు, మన రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి దోహదం చేసే ఆలోచనలకు దారితీస్తుందని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేన రెడ్డి విసి అండ్ ఎండి శ్రీమతి ఏ సోనీ బాలాదేవి లు అభిప్రాయపడ్డారు

## హైదరాబాద్ లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

- 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్
- దాదాపు 15 వేల మంది యువతకు ఉద్యోగాలు
- అమెరికాలో సీఎంతో చర్చలు జరిపిన కంపెనీ ప్రతినిధి బృందం





**హైదరాబాద్ :**
ప్రపంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణలో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది. హైదరాబాద్ లో దాదాపు 15 వేల మంది ఉద్యోగులకు పని కల్పించేలా కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఇరవై వేల మంది ఉద్యోగులుండేలా పది లక్షల చదరపు అడుగుల స్థలంలో ఈ సెంటర్ ను స్థాపించనుంది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల సందర్భంగా ఈ ఒప్పందం జరిగింది. గత ఏడాది ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఈ ఒప్పందానికి పునాదులు పడ్డాయి. సాంకేతికత, కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్? లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గ చూపింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా చాటుకుంటున్న హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరించటం సంతోషంగా ఉందని కాగ్నిజెంట్ సీఈవో ఎస్. రవికుమార్ అన్నారు.

హైదరాబాద్ లో నెలకొల్పే కొత్త సెంటర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్లకు మెరుగైన సేవలందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఐటీ సేవలతో పాటు కన్సల్టింగ్ లో అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్ మరియు క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది.

ఐటి రంగానికి మరింత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. కాగ్నిజెంట్ కంపెనీ కొత్త సెంటర్ ఏర్పాటుతో ప్రపంచ టెక్నాలజీ కంపెనీలన్నీ హైదరాబాద్ ను తమ ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకుంటాయని అభిప్రాయపడ్డారు.

కాగ్నిజెంట్ కంపెనీకి తమ ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని ప్రకటించారు. కొత్త సెంటర్ ఏర్పాటుతో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు. హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని ఇతర టైర్-2 నగరాలలో కూడా ఐటీ సేవలను విస్తరించాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు కంపెనీ ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రముఖ టెక్ కంపెనీలన్నీ హైదరాబాద్ వైపు చూస్తున్నాయని, ఇక్కడ కొత్త కేంద్రాన్నిస్థాపించాలనే కాగ్నిజెంట్ నిర్ణయం హైదరాబాద్ వృద్ధికి దోహదపడుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్బాబు అభిప్రాయపడ్డారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన అనర్హత వేటు తప్పదు - కేటీఆర్

-ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల పైన ఢిల్లీలో బీఆర్ఎస్ న్యాయపోరాటం
-రాజ్యాంగ నిపుణులతో పార్టీ సీనియర్ ప్రతినిధుల బృందం సమావేశం
-త్వరలోనే సుప్రీంకోర్టులో పార్టీ తరపున కేసు వేయనున్నట్లు తెలిపిన కేటీఆర్



**- కోర్టు తీర్పు ద్వారా నెల రోజుల్లోనే ఫిరాయింపు నేతల అనర్హత అంశంలో స్పష్టత వస్తుందన్న రాజ్యాంగ నిపుణులు**

తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవు...పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్తాం- కేటీఆర్

పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని పలువురు ప్రముఖ న్యాయ కోవిదులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల బృందం చర్చలు జరిపింది. అటు రాజ్యాంగ నిపుణులతోనూ ఇవ్వాళ పార్టీ ప్రతినిధి బృందం సమావేశమైంది. ఇప్పటికే పార్టీ ఫిరాయింపుల విషయంలో మణిపూర్ కు సంబంధించి ఎమ్మెల్యే సహా సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చిందని రాజ్యాంగ నిపుణులు చెట్పట్ ఆర్యమా సుందరం పార్టీ బృందానికి తెలిపారు. గతంలో మాదిరిగా అనర్హత వేటు విషయంలో సుదీర్ఘ కాలం పాటు నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ ఈ అంశాన్ని నాన్చలేరని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హత వేటుకు సంబంధించి హైకోర్టులో వేసిన పిటిషన్ తో పాటు, పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన స్పీకర్ కు చేసిన ఫిర్యాదు విషయాన్ని, వాటికి సంబంధించిన పత్రాలను న్యాయ నిపుణులకు బీఆర్ఎస్ నేతలు అందించారు. ఈ విషయంలో ప్రస్తుతం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నందున హైకోర్టు సైతం ఎక్కువ కాలం వాయిదా వేసే అవకాశం లేదని న్యాయ నిపుణులు తెలిపారు. హైకోర్టు నిర్ణయం త్వరగా ప్రకటించకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. సుప్రీంకోర్టు తీర్పులతోపాటు న్యాయ కోవిదులు, రాజ్యాంగాన్ని నిపుణులు చెబుతున్న సలహాలు, సూచనల మేరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ద్వారా నెల రోజుల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన అర్హత వేటు అంశం తేలిపోతుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికలు తప్పవని... పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెప్తామన్నారు. ఒకవైపు జాతీయ స్థాయిలో పార్టీ ఫిరాయింపుల పైన సుద్దపూస ముచ్చట్లు చెబుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. త్వరలోనే కోర్టుల సహాయంతో కాంగ్రెస్ కు సరైన గుణపాఠం చెబుతామన్నారు. రాజ్యాంగ నిపుణులు, న్యాయ కోవిదులతో జరిగిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు, జగదీష్ రెడ్డి, గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహా పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## సెప్టెంబర్‌లో జమ్మూ కశ్మీరు అసెంబ్లీ ఎన్నికలు




జమ్మూ కశ్మీరు ఆగస్టు 5 : జమ్మూ కశ్మీరు అసెంబ్లీ ఎన్నికలు సెప్టెంబర్‌లో జరుగుతాయని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి సోమవారం ప్రకటించారు. అభివృద్ధి క్రమం కొనసాగడానికి, ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు బిజెపిని అధికారంలోకి తీసుకురావాలని ఆయన కేంద్ర పాలిత ప్రాంత ప్రజలకు పిలుపునిచ్చారు.
ఐదేళ్ల క్రితం ఆగస్టు 5న ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసిన దరిమిలా జమ్మూ కశ్మీరులో పాకిస్తాన్, దాని నిఘా సంస్థ ఐఎస్ ఐ కార్యకలాపాలు కట్టడయ్యాయని కిషన్ రెడ్డి చెప్పారు. జమ్మూ కశ్మీరులో ఉగ్రవాదాన్ని బలపరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన పాకిస్తాన్‌ను హెచ్చరించారు. జమ్మూ కశ్మీరులో బిజెపి ఎన్నికల ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్న కిషన్ రెడ్డి 370వ అధికరణ రద్దు ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మూ శివార్లలోని బనా సింగ్ స్టేడియంలో బిజెపి నిర్వహించిన ఏకాత్మ మహోత్సవంలో ప్రసంగించారు. బిజెపి జాతీయ ప్రధాన కర్యదర్శి, జమ్మూ కశ్మీరు ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్, జమ్మూ కశ్మీరు బిజెపి అధ్యక్షుడు రవీందర్ రైనా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఆర్టికల్ 370 రద్దు, బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని విస్తరించడం వంటి మార్పులను తీసుకువచ్చిన బిజెపికి పూర్తి మెజారిటీతో జమ్మూ కశ్మీరు ప్రజలు పట్టం కడతారని ఆశిస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. ప్రతిపక్ష కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతూ పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాదం ద్వారా జమ్మూ కశ్మీరుకు చావులను, విధ్వంసాన్ని తీసుకువచ్చిన ఆర్టికల్ 370ని మళ్లీ అమలు చేస్తామని ఆ పార్టీలు చెబుతున్నాయని ఆయన అన్నారు. మళ్లీ ఆర్టికల్ 370ని అమలు చేస్తామని చెబుతున్న ప్రతిపక్షాలకా లేక జమ్మూ కశ్మీరును అభివృద్ధి పథంలో అగ్ర స్థానంలో నిలబెట్టి, శాంతి, సౌభాగ్యాలను కల్పించాలని భావిస్తున్న బిజెపికి పట్టం కడతారో ప్రజలే నిర్ణయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## తెలంగాణ స్కిల్ వర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్ర

- న్యూజెర్సీ ప్రవాసుల సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక 'తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ'కి చైర్మన్‌గా ప్రఖ్యాత పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ అధినేత పద్మభూషణ్ ఆనంద్ మహీంద్ర వ్యవహరిస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఆదివారం న్యూజెర్సీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణ స్కిల్ యూనివర్సిటీకి చైర్మన్‌గా వ్యవహరించాలని తాను కోరటంతో ఆనంద్ మహీంద్ర అంగీకరించారని, కొద్ది రోజుల్లోనే వారు బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. తెలంగాణ యువతను ప్రపంచంలోనే ఉత్తమ నైపుణ్యం కలిగినవారిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటైన తెలంగాణ స్కిల్ యూనివర్సిటీకి అంతర్జాతీయంగా పేరున్న ప్రముఖుడినే అధినేతగా నియమిస్తామని ముఖ్యమంత్రి ఇటీవల అసెంబ్లీలోనూ ప్రకటించారు. ఆనంద్ మహీంద్రా ఇటీవల హైదరాబాద్ లో ముఖ్యమంత్రి గారితో సమావేశమైన సందర్భంలోనూ తెలంగాణ స్కిల్ యూనివర్సిటీపై చర్చలు జరిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ ని సన్మానించిన

**- ఎన్ ఎస్ యు ఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ రెహమాన్**



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 5 : నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత ఏడు సంవత్సరాలుగా ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న అబ్బా చిరంజీవి ఇటీవల బదిలీపై హైదరాబాద్ వెళ్లారు.వారి స్థానంలో నూతనంగా కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న జైపాల్ రెడ్డిని విద్యాశాఖ అధికారులు భీంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రిన్సిపాల్ గా నియమించారు. ఈ సందర్భంగా సోమవారం రోజు నిజామాబాద్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ రెహమాన్ మరియు ఎన్ ఎస్ యు ఐ సభ్యులు మర్యాదపూర్వకంగా నూతనంగా వచ్చిన ప్రిన్సిపాల్ ని కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు. అనంతరం ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షుడు సయ్యద్ రహమాన్ మాట్లాడుతూ. గతంలో విధులు నిర్వహించిన ప్రిన్సిపల్ అబ్బా చిరంజీవి సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ లెక్చరర్ కృష్ణ దాస్, అధ్యాపకులు జయానంద్ జాన్, రామ్ చందర్, శ్రీనివాస్ గౌడ్, క్రాంతి కృష్ణ, శ్రీకాంత్ అరుణ, శోభ , సత్యనారాయణ, ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నాయకులు సయ్యద్ రహిల్, లక్ష్మణ్ చందు, ఈమాత్, రోమాన్, రామ్, సంతోష్ ,బన్నీ, హేమజా తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 5: కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం ఉదయం జుక్కల్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆటెండర్ రిజిస్టర్ పరిశీలించడమే కాకుండా విద్యాబోధన,పాఠశాలలు ఉన్న అన్ని సౌకర్యాలు పట్ల విద్యార్థినిలకు అడిగి తెలుసుకున్నారు దీంతోపాటు అమ్మ ఆదర్శ పాఠశాలలు భాగంగా జరిగిన పనులను ప్రత్యేక అధికారి అశ్వినితో అడిగి వివరాలు తెలుసుకున్నారు, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఆదేశించారు.

# సమస్యల పరిష్కారానికి నేరుగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి చెప్పుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా ప్రజలకు సూచించారు.

**- 226 ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ.**




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 5: సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలి కానీ ఇతరుల మీద ఆధారపడరాదని సూచించారు.వివిధ ప్రజలు పెట్టుకున్న అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు-30, ధరణి భూ సమస్యలు-50,, పింఛన్ల కొరకు-45, రుణమాఫీ-40, ఉపాధి కోసం 05 ఇతర సమస్యలు-56 ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తుల సమర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేబర్తి గ్రామ పంచాయతీకి సీఎం చిత్రపటం అందజేసిన

**- కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి**

తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 05 సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో సోమవారం రోజు గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు.ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాల విద్యార్థులు,మరియు ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలతో కలిసి కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ ప్రత్యేక అధికారి,మండల ఎమ్మార్వో అరిఫా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి మాట్లాడుతూ గ్రామంలో పద్ధతనం పరిశుభ్రత మనందరి బాధ్యత అని,గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ ఒక చెట్టును ఖాళీ ప్రదేశంలో నాటాలని అన్నారు.



గ్రామ పరిశుభ్రతకు గ్రామంలోని యువకులందరూ కలిసి చెట్లను నాటలని కోరారు.అనంతరం గ్రామ పంచాయతీలో ప్రత్యేక అధికారికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ ఎంఆర్ఓ అరిఫా, పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్,జెడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు శంకర్ రెడ్డి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు,ఉపాధ్యాయులు, అంగన్వాడీలు రాణి, స్వప్న, ఆశ వర్కర్లు,లత, ఫీల్డ్ అసిస్టెంట్ లలిత, సిఏ కవిత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అఖిల, యువ నాయకులు, గాలేష్, రాజు, మహేందర్, అనిల్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎన్ రాజును మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ గైని శ్రీకాంత్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా పిట్లం ప్రతినిధి ఆగస్టు 4: కామారెడ్డి జిల్లా పిట్లం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎన్ రాజు మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ గైని శ్రీకాంత్ సదాశివ నగర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహించి ప్రజలకు ఉత్తమ సేవలందించి ప్రజల మందనాలు పొంది బదిలీపై పిట్లం పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఎస్సై ఎన్ రాజును మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని జర్నలిస్టు గైని శ్రీకాంత్ అన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 05: బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు, వీరన్నపేట గ్రామ మాజీ సర్పంచి, వల్లూరి శ్రీనివాస్ తల్లి వల్లూరి సాయమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, మాజీ ఎంపీపీ పుల్లంపల్లి కరుణాకర్, మాజీ ఎంపీటీసీ శివశంకర్ గౌడ్, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు



పెడతాల ఎల్లారెడ్డి, నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, వకుళభరణం నర్సయ్య పంతులు, కొమురవెల్లి మాజీ జెడ్పిటిసి సిలువేరు సిద్ధప్ప, మాజీ ఎంపీపీ తలారి కీర్తన కిషన్,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోతిదాసు, చుంచనకోట మాజీ ఎంపీటీసీ వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్, తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# ఫ్రెండ్లీ పోలీస్ కాదు.. ఇది లాఠీ పోలీస్

**- బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

షాద్ నగర్ దళిత మహిళను పరామర్శించిన బీఆర్ఎస్ బృందం మహిళ అని చూడకుండా అవమానకరంగా కొట్టారు సభ్య సమాజం తలదించుకోవాలి పోలీసులకు ఇంత ఎలా వచ్చింది..!? ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్ నందిగామ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్ తో పోలీసుల సెటిల్మెంట్లు – ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఆరోపణలులి కెసిఆర్ ఆదేశాల మేరకు సునితనుపరామర్శించినట్టు వెల్లడిపోలీసు బాధిత మహిళలకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి రూ. 1లక్ష తక్షణ సాయం బాధితురాలని పరామర్శించిన ఎమ్మెల్సీ సురభి వాణీ, మాజీ ఎంపీ మంద జగన్నాథం, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టు తమ




ప్రభుత్వంలో ఫ్రెండ్లీ పోలీసులు ఉండరని.. లాఠీ పోలీసులు మాత్రమే ఉంటారని చెప్పారని అది షాద్ నగర్ పోలీస్ నిజం చేశారని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో హరిజన వాడకు చెందిన సునీతను పోలీసులు దొంగతనం కేసులో

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి.

- ఆరోగ్యాన్ని కాపాడుకోండి.
- మొక్కలు పెంచండి పర్యావరణాన్ని పరిరక్షించండి.
- స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.
- అదనపు కలెక్టర్ కె సీతారామారావు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 5 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటీల్లో పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ కె. సీతారామారావు అన్నారు. ఆగష్టు 5 నుండి 9 వ తేది వరకు 5 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు విద్యార్థులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల బారిన పడకుండా కాపాడుకొవచ్చు అని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ మండలంలోని గుడిపల్లి నాగర్ కర్నూల్ పట్టణంతోపాటు బిజినపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు పాల్గొన్నారు. బిజినపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో స్వచ్ఛదనంతో పాటు విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంచాలనే ఉద్దేశ్యంతో 5 రోజుల పాటు ఈ కార్యక్రమం చేపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లాలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని షెడ్యూల్ వారీగా రోజుకో కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టి 5 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళికరూపొందించిందన్నారుగ్రామాల్లో, మున్సిపాలిటీల్లో ప్రతి రోజూ చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతుందన్నారు. ప్రజలు సైతం తమ ఇళ్ళలో, పరిసరాల్లో పరిశుభ్రం చేసుకొని స్థలం ఉన్న ప్రతిచోటా మొక్కలు నాటాలని తద్వారా జిల్లాలో అటవీ శాతాన్ని పెంచాలని కోరారు. అంగన్వాడి కేంద్రంలో గుడ్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అమలుతీరును ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మహాత్మ జ్యోతిరావు పూలే విద్యార్థులు ఎంపిక..



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. ఈనెల 2 వ తేదీన నారాయణపేటలో జరిగిన అథ్లెటిక్స్ ఎంపికలో మక్తల్ మక్తల్ మహాత్మా జ్యోతి రావు పూలె బాలికల పాఠశాల విద్యార్థులు హైదరాబాద్ సరూర్ నగర్లో జరిగే రాష్టస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు 6 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ రేవతి విలేకరులకు తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు గీత, కృష్ణవేణి, పి ఈ టి రమణమ్మ పాల్గొన్నారు.

# బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ నీరేష్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 05: చేర్యాల పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చి భాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ నీరేష్ ను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఎస్ఐ ని కలిసిన వారిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు,కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, మాజీ సర్పంచ్ అవుశర్ల యాదయ్య, మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ, తడ్కా లింగం, బండి శ్రీనివాస్ ఉన్నారు.

# ఇంటింటా విరివిగా మొక్కలు నాటాలి.

- వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలి.
- స్వచ్ఛ ధనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్ట 5): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని వంగూర్, ఉప్పునుంతల, మండలాల్లోని, కాంసాన్పల్లి పోల్కంపల్లి గ్రామాల్లో గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని మొక్కలు నాటారు. గ్రామాల్లో విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చెట్లు ప్రగతికి మెట్లు అని చెట్లే మనిషికి జీవనాధారం ప్రాణవాయువును ఇచ్చేయమని అటువంటి చెట్లను నాటి పెంచే బాధ్యత కూడా



తీసుకోవాలని అన్నారు. ఇంటింటా మొక్కలు నాటడంతోపాటు తమ గ్రామాల్లో రోడ్ల వెంట ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు....

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 6 తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని శాసన సభాపతి గౌ.శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ , మంత్రులు గౌ.శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , గౌ.శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.

అనంతరం క్యాంపు కార్యాలయంలో అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో అభిమానుల మధ్య రాష్ట్ర మంత్రుల సమక్షంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ జన్మదిన వేడుకల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వసుజాత, చేవేళ్ళ మాజీ పార్లమెంటు సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డితో పాటు నియోజకవర్గం వ్యాప్తంగా పలు గ్రామల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు...



# స్వచ్ఛతనం-పచ్చతనం 9వ వార్డులో ర్యాలీ.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 5: స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం భాగంగా సోమవారం 9వ వార్డులో ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమం పరిసరాలు పరిశుభ్రత తదితర విషయాలపై స్కూల్ విద్యార్థులతో కలిసి వార్డు మొత్తం ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది

ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మేడి కళ్యాణి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మేడి మధుసూదన్ రావు మున్సిపల్ అధికారులు నగేష్ కిషన్ భవాని ఆర్పి జ్యోతి ఆశా కార్యకర్త విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా బిఎల్ సంతోష్ కి స్వాగతం పలికిన శ్రీ మారుతి కిరణ్ బూనేటి,

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 6 బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సంఘటన మంత్రి శ్రీ బిఎల్ సంతోష్ తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా వారికి శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతీ కిరణ్ బూనేటి సెలవుతో సన్మానించారు.



# నేటి నుంచి స్వచ్ఛదనం- పచ్చదనం విజయవంతం చేయండి.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 5) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణే ధ్యేయం. ఈనెల5 నుండి 9వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహణ. అందరం స్వచ్ఛదనం- పచ్చదనంలో పాల్గొందాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ శైలజ , మున్సిపాలిటీ కమిషనర్, ఆర్ డి ఓ ,అధికారులు మున్సిపాలిటీ కౌన్సిలర్లు గౌరీశంకర్ శివ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పోరాట రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న చిన్నపిల్లలు



తెలంగాణ కెరటం స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 5 ఎమ్మార్పీఎస్ ,ఎం ఎస్ పి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఎంఆర్పిఎస్ సుదీర్ఘ పోరాటంలో మేము సైతం అంటూ ఎంఆర్పిఎస్ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న చిన్న పిల్లలు ఎంతోమంది నాయకులు కార్యకర్తలు పోలీసుల లాటి దెబ్బలు పోలీసు నిర్బంధాలు జైలు జీవితాలు చిన్నపిల్లల రిలే నిరాహార దీక్షలు ఎన్నో రకాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటాలు మూడు దశాబ్దాల నిరీక్షణ తర్వాత ఎస్సీల కేటగిరేషన్ ఆగస్టు ఒకటవ తేదీన సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగినది. ఆగస్టు నెలలో ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దినం అదేవిధంగా ఆగస్టు 1ఒకటవ తేదీన మాదిగలకు ఉప కులాలకు స్వాతంత్ర స్వాతంత్ర్యం వచ్చిన రోజు మరియు పండుగ దినం ఈ విషయం దండోరా ఉద్యమానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు ప్రతి ఒక్కరికి సామాజిక ఉద్యమ అభినందనలు తెలిపారు. ఒక్కగానొక ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించడం కోసం జరిగిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న చిన్నపిల్లలు. బొడ్డు దయాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ పోలీ టు బ్యూరో సభ్యులు కుమారుడు బొడ్డు సుమన్ కుమార్, మంద కుమార్ మాదిగ ఎం ఎస్ పి జాతీయ నాయకులు కుమారుడు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ కుమారుడు, వేల్పుల వీరన్న ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కుమారుడు బోట్ల బిక్షపతి మాదిగ కుమారుడు తదితరులు పాల్గొన్నారు.

# దౌన్కల్ లో ఘనంగా జరిగిన స్వఛ్ఛధనం పచ్చదనం విజయవంతం



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 5 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని దౌన్కల్ గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారిని, మోర్తాడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.వో. లావణ్య,సీనియర్ కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో గ్రామ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అంగన్వాడి కార్యకర్తలు, స్వయం సహాయక గ్రూపు మహిళలు, ఉపాధి హామీ కూలీలు, ఆశ వర్కర్లు, ఏ.ఎన్.ఎంలు,యువకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం, పచ్చదనం ప్రతి ఒక్కరూ తమ గ్రామంలో, ఇంటి ముందు, రోడ్లపై, చెత్తాచెదారం లేకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని, ప్రభుత్వం ప్రజల సంరక్షణ కోసం చేపట్టిన కార్యక్రమంలో ఐదు రోజులపాటు ప్రతి ఒక్కరు విచ్చేసి తమ గ్రామాన్ని పరిశుభ్రత పచ్చదనం గ్రామంలో తీర్చిద్దాలని ఏ.వో. లావణ్య, కార్యదర్శి స్వప్న కోరారు. ఈకార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## మొక్కలు నాటిన గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల అధికారులు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 5 : నిజామాబాద్ జిల్లామోర్తాడ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయంలో రాష్ట్ర సీ.ఎం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన స్వచ్ఛ ధనం, పచ్చదనం కార్యక్రమాన్ని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కం అశోక్, కొమురె శ్రీధర్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సందీప్, ఎం.పీ.డీ.వో తిరుమల,ఈ. జి.యస్. అధికారిని శకుంతల, కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు,సీ.సీ.లు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఉపాధి హామీ కూలీలు, జి .పి సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# పండిత పరిషత్ కృషి వల్లనే పదోన్నతులు సాధ్యం.

**– ఆర్ యు పి పి టి ఎస్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్.**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 5): రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ కృషి వల్లనే భాషా పండితులకు పదోన్నతులు సాధ్యమయ్యాయని ఆర్యుపిటిఎస్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్ అన్నారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల, అచ్చంపేట, అమ్రాబాద్, వంగూరు, మండలంలోని హిందీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాల వల్ల సోదర సంఘాల తోడ్పాటుతో భాషా పండితులు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతలు పొందడం ఆనందదాయకం అన్నారు. సుమారు రెండు దశాబ్దాలుగా చేస్తున్న పోరాటాల ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహృదయంతో న్యాయం చేశారని ఆయన అన్నారు. భవిష్యత్తులో పండితుల సమస్యల పరిష్కారానికి ఆర్ యు పి పి టి ఎస్ ఎల్లవేళలా ముందుంటుందని ఆయన తెలిపారు భవిష్యత్తులో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత సంఘానికి ప్రాథమిక సభ్యులు అండదండలుగా నిలవాలని ఆయన కోరారు రాబోవు రోజుల్లో ప్రభుత్వ పెద్దలను జిల్లా అధికారులను సన్మానించుకోవాల్సిన అవసరము ఉందన్నారు. భాషా పండితుల పదోన్నతులకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అమ్రాబాద్ హిందీ స్కూల్ కాంప్లెక్స్ ను సందర్శించారు. అనంతరం ఆయా మండలాల్లో పాఠశాలలో సభ్యత్వ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు అక్కడ ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, బాలకిషన్ ను విజయకుమార్ను హిందు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఇటీవల పదోన్నతులు పొందిన పదోన్నతులు పొందిన హిందీ ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సన్మానించారు. జిల్లాలోని అన్ని తెలుగు హిందీ కాంప్లెక్స్ సముదాయాలను సందర్శించి భారీ ఎత్తున సభ్యత్వ నమోదును చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, బాలకిషన్, పండిత పరిషత్ జిల్లా నాయకులు జానయ్య, రూప్లా నాయక్, మహమ్మద్ బురాన్ ,సాజిద్ ,రవి బసవయ్య, రామచంద్రం,తగిలి శ్రీనువాసులు, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో ర్యాలీ.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 5: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీలో సోమవారం పచ్చదనం–స్వచ్ఛదనం కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ప్రారంభించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెత్త కుప్పగా మారుతున్న మెట్పల్లి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ మెట్ పల్లి కెనాల్.......



తెలంగాణా కెరటం : మెట్ పల్లి ప్రతినిధి,ఆగస్ట్ 05 శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు యొక్క ముఖ్య కాలువ అయినటువంటి మెట్పల్లి కెనాల్ కొన్ని వేల ఎకరాలకి సాగు నీరు అందిస్తూ ఎన్నో సంవత్సరాలుగా రైతు లకి జీవన ఆధారంగా అందిస్తూన్నా విషయం అందరికి తెలిసిందే అయితే మెట్పల్లి పట్టణం లోని అయ్యప్ప గుడి దగ్గర కెనాల్ కి రెండు వైపులా ఉన్నా ప్రజలు తమ ఇంట్లో ని చెత్త చెదరాలను కెనాల్ లో వేయడం వలన కెనాల్ మొత్తం మురికి కాలువగా మారింది.. ఈ చెత్త మొత్తం కూడా పక్కనే ఉన్నా వెల్లుల్లా గ్రామం లో ఉన్నా బ్రిడ్జి గేట్ ల వద్ద పేరుకు పోయి నీటి కాలుష్యంగా మారుతుంది.... ఇంత జరిగినా కూడా ఇటు మెట్ పల్లి మున్సిపాలిటీ. అటు వెల్లుల్ల గ్రామ పంచాయతీ వారు పట్టించుకోకపోవడం చాలా బాధకరం.. ఈ సమస్య పైన అధికారులు స్పందించి కెనాల్ లో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు..

## అంగడి కిష్టాపూర్ లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 05 సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడి కిష్టాపూర్ గ్రామంలో చుట్టు ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రత్యేక అధికారి భాగ్య రేఖ అన్నారు. గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమమని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మన ఇంటిని మనమే శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటి పరిసరాలలో అశుభ్రమైన వస్తువులలో నిలువ ఉన్న నీరు తొలగించి,ఇంటి పరిసరాలలో చెత్తా,చెదారం లేకుండా తొలగించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని దోమల బెడద లేకుండా చేయాలని,దోమల ద్వారా డెంగ్యు,మలేరియా వంటి విషపూరితమైన జ్వరాలు రాకుండా ఉండాలంటే మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు గౌడ్,పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్,ఉపాధ్యాయులు చిన్ని కృష్ణ,సంతోషి మాత,అంగన్వాడీలు,ఆశ వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## మర్కుక్ లో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ప్రారంభం

తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 05 స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమము లో భాగంగా సోమవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని స్వచ్ఛదనం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమం భాగంగా ప్రత్యేక అధికారి ఏ పీ డి బాలకృష్ణ,తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్,పంచాయతి కార్యదర్శి శాంతి,ఆధ్వర్యంలో స్థానిక నాయకుల స్వయం సహాయక సంఘాలు యువజన సభ్యులతో సమావేశమై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ శాంతి ,ప్రత్యేక అధికారి ఏ పీ డి బాలకృష్ణ, మాట్లాడుతూ స్వచ్ఛందనం పచ్చదనం కార్యక్రమాలు ఈరోజు నుంచి 9వ తేదీ వరకు కొనసాగుతుందని,దీనిలో భాగంగా ప్రతిరోజు దోమల పైన శానిటైజర్ మురికి కాలువలు శుభ్రపరచడం. దోమలు రాకుండా జాగ్రత్తలు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి తెలియజేస్తూ ముఖ్యంగా వీధి కుక్కల వల్ల ముప్పుపై ఐఇసి ప్రచారం నిర్వహించాలని,అలాగే గృహ స్థాయిలో చెత్తను వేరు చేయాలని అన్నారు. పారిశుధ్యం తోటలో పెంపకం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి డెంగ్యూ మరియు మలేరియాలపై ప్రచారం నిర్వహించాలని అన్నారు. మనం తాగే నీరు ప్రతిరోజూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,జితేందర్ రెడ్డి,ఆశ వర్కర్లు ,అంగన్వాడీలు,సి ఏ లు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 75వ వన మహోత్సవం పచ్చదనం- స్వచ్ఛదనం కార్యక్రమం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 5: మున్సిపల్ లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగించి ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,కామారెడ్డి లో ఎన్నికల్లో పోటీ చేయకున్నా కూడా కామారెడ్డి పుట్టిన గడ్డపై ఉన్న ప్రేమతో అభివృద్ధికి కృషి చేస్తున్నా , అభివృద్ధిలో పోటీ పడాలే తప్ప అభివృద్ధి అడ్డుకోవడంలో పోటీపడుతున్నరు కొందరు కామారెడ్డి లో జరుగుతున్న అభివృద్ధి పై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదులు తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. కొందరు సొంత నిధులతో అభివృద్ధి చేస్తామని గాలి మాటలతో డబ్బాలు కొట్టి ప్రభుత్వం నుండి చేపట్టే అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారు. దంచి కొట్టే ఉపన్యాసాలు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు ఏమీ జరగడం లేదు గాలి మాటలు నీటి మూటలు గా మారుతున్నాయి. కామారెడ్డి నియోజకవర్గంలో పనిచేయడానికి అధికారులు ఎవరు ముందుకు రావడం లేదు ఇక్కడ పనిచేస్తున్న అధికారులు వేరే దిక్కు వెళ్లిపోతున్నారు. ప్రతి ఒక్కరు చెట్లను నాటాలి.. నాటిన చెట్లను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉంది. భవిష్యత్తు తరాలకు మంచి ఆక్సిజన్ అందాలంటే ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలి. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాటిన చెట్లను సంరక్షించలేరు. కామారెడ్డి పట్టణానికి ప్రత్యేక నిధుల ద్వారా 240 కోట్లతో జలాల్ పూర్ నుంచి మల్లన్న గుట్ట వరకు త్రాగునీరు పైప్ లైన్ల కొరకు నిధులు మంజూరు. కామారెడ్డి మున్సిపాలిటీకి అమృత్ స్కీమ్ కింద 93 కోట్ల పనులకు టెండర్లు పూర్తి. కామారెడ్డి పట్టణాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం. కామారెడ్డి నియోజకవర్గానికి సాగునీరు కొరకు ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు పథకం కింద 1200 కోట్లు అవసరముండగా సీఎం రేవంత్ రెడ్డి 200 కోట్లు మంజూరు చేశారు. దీని ద్వారా 2,54,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. కామారెడ్డి పట్టణంలో కరెంటు సమస్య లేకుండా తీర్చడానికై త్వరలో కామారెడ్డి పట్టణానికి ప్రత్యేక నిధుల ద్వారా 133/11 సబ్ స్టేషన్ మంజూరు చేయిస్తానని హామీ.

# పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**– డీసీసీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి**

**– కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా, మండల, పట్టణ కమిటీల నియామకం**

**– జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలిగా దాసరి కళావతి**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 05: పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డీసీసీ జనగామ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ సిద్దిపేట జిల్లా మహిళా కమిటీని ఎంపిక చేయగా ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి హాజరయ్యారు. ఈ మేరకు మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలిగా దాసరి కళావతి,ప్రధాన కార్యదర్శిగా తోళ్ల రాజేశ్వరి,మహిళా కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శిగా నాగిళ్ల భాగ్యలను నియమించిన అనంతరం చేర్యాల మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రేకులపల్లి విజయలక్ష్మి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వంగ జయరెడ్డి లను నియమించిన కొమ్మూరి వారికి నియామక పత్రాలను అందచేసిన అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా కాంగ్రెస్ పటిష్ఠతకు కృషి చేయాలని, పార్టీ చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నూతన కమిటీకి సూచించారు. తమ నియమకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులకు,కార్యకర్తలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ కు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**– మున్సిపల్ కమిషనర్ అంజయ్య**




తెలంగాణ కెరటం ఆగస్టు 05 కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణం నందు పునర్నవ సోషల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాగజ్నగర్ మున్సిపాలిటీ సహకారంతో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ, సమాజ పరిశుభ్రతను ప్రోత్సహించడం కొరకు అవగాహణ నిర్వహించరు. బస్ స్టాప్ లో మొక్కలు నాటారు. బస్స్టాప్ నుండి లారీ చౌరస్తా వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ అంజయ్య మాట్లాడుతూ పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రతీ ఒక్కరు కృషీ చేయడం వలన పర్యావరణ పరిరక్షణ సాధ్యం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పునర్నవ సోషల్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ బోర్లకుంట, ఆశా కార్యకర్తలు, మెప్మా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 5: కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్అలీ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న సిఎంఆర్ఎఫ్ ఫైళ్లను ముఖ్యమంత్రితో మాట్లాడి కామారెడ్డి నియోజకవర్గంలో దాదాపు 300 మందికి సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది. అన్నారు. ఎవరు పంచారు అనేది ముఖ్యం కాదు ఎవరు మంజూరు చేయించారనేది ముఖ్యమన్నారు. మేము బేశ జాలాలకు వెళ్ళమని పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గం ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. అలాగే రుణమాఫీ పై కొన్ని ఫిర్యాదులు వస్తున్నాయి. కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకుల్లో పోడు భూములు అసైన్మెంట్ భూములపై రుణాలు రద్దు కాలేదని అంటున్నారు. దీనిపై షబ్బీర్ అలీ వెంటనే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడారు. ఎవరు కూడా అధైర్యపడవద్దని అందరి రుణాలు మాఫీ జరుగుతాయని మూడో విడత రెండు లక్షల రుణమాఫీ కూడా మొదలైందని తెలిపారు. ఎవరికి రుణమాఫీ జరగలేదు. వారందరూ తమ తమ సమస్యలను మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా అందరికీ రుణ మాఫీ జరిగేలా చూస్తాను అన్నారు.

## ప్రగతి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవం..



కాప్రా/జవహర్ నగర్, ఆగస్టు 5 (తెలంగాణ కెరటం) కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీ లో ఆదివారం రోజున కాలనీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్తి కాలనీవాసుల సమక్షంలో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ కాలనీ అభివృద్ధి కోసం సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు పనిచేస్తుందని తెలిపారు. కాలనీ ప్రజల సమస్యలు ఏమి ఉన్నా కూడా కమిటీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షులుగా చిన్నం బాలనరసింహ, ఉపాధ్యక్షులు ఆనందాస్ ప్రకాష్, జనరల్ సెక్రెటరీ ఖాతా శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బీరకాయల లక్ష్మీభాయ్, ఆర్గనైజర్ కార్యదర్శి నాగసముద్రం కుమారస్వామి, కోశాధికారి చుక్క యాదయ్య, సభ్యులుగా కదారి గణేష్, వాలి శివప్రసాద్, మాతంగి జోజి కుమార్, ఎం వీరభద్రరావు, టి శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, యు.పుణ్యవతి లుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ మహేందర్.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 5: మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్చందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కలెక్టర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 5: సోమవారం జుక్కల్ శాసన సభ్యులు లక్ష్మీ కాంతారావు తో కలిసి జుక్కల్ మండలకేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. 1.మొదటగా అంబేద్కర్ చౌరస్తా నుండి జెడ్ పి హెచ్ ఎస్ వరకు కాలినడకన విద్యార్థులలో కలిసి ర్యాలీ నిర్వహించమైనది.జడ్.పి.హెచ్ ఎస్ లో మీటింగు నిర్వహించి జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రాధాన్యతను విద్యార్థులకు వివరిస్తూ స్వచ్ఛతను పచ్చదనం అనేది అందరి సామాజిక బాధ్యత అని అన్నారు. పరిసరాల అపరిశుభ్రత వలన వ్యాధులు వ్యాపిస్తాయని ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాట పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. చెత్తను సేకరించడానికి మల్టీపర్పస్ వర్కర్స్ తో పాటు ట్రాక్టర్లు అందుబాటులో ఉన్నాయని ప్రతిరోజు చెత్తను సేకరించి తడి పొడి చెత్తగా సిగరెట్ చేసి సిగ్రిగేషన్ షెడ్ లో చెత్తతో కంపోస్ట్ ఎరువులు తయారు చేసి రైతులకు అందించడం జరుగుతుందని తద్వారా వ్యవసాయ భూములు సర్వంతమవుతాయని అన్నారు. నీరు నిలువ ఉంటే దోమలు పెరిగి మలేరియా డెంగ్యూ వ్యాధిని వ్యాపింప చేస్తాయని నీరు నిలో ఉంచకుండా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించి నిలువ నీటిని పారవేయాలని అన్నారు. మిషన్ భగీరథ త్రాగునీరు కలుషితం కాకుండా ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని, కాశీ తల్లార్చిన నీటిని ప్రజలు తాగాలని సూచించారు. అలాగే చెట్లు వాతావరణం లో ఆక్సిజన్ సృష్టిస్తాయని వన మహోత్సవం కార్యక్రమం ద్వారా అన్ని ఖాళీ స్థలాలలో విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు చేపట్టాలని, ప్రతి ఇంటిలో ఆరు మొక్కలు నాటడంతో పాటు ప్రతి విద్యార్థి పుట్టినరోజు లేదా ఇతర పండుగ రోజులలో మొక్కలు నాటి వాటిని పెద్ద చేసే బాధ్యత తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం సందర్భంగా పిల్లలకు ఈజీ రైటింగ్ నిర్వహించడం జరిగిందినది. ఈజీ రైటింగ్ యిందు గెలుపొందినవారికి బహుమతులు ఇవ్వడం జరిగినది. గ్రామపంచాయతీలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పెంపుడు కుక్కలకు ఆంటీ రాబిస్ వ్యాక్సిన్ టీకాలు వేయడం జరిగింది. ప్రతి ఒక్కరు తమ తమ పెంపుడు కుక్కలకు ఏ ఆర్ వి టీకాలు వేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో 17 పెంపుడు కుక్కలకు ఆంటీ రాబిస్ వ్యాక్సిన్ ( ఏ ఆర్ వి) టీకాలు వేయడం జరిగిందని డాక్టర్ పందరి తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వన మహోత్సవంలో భాగంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరియు జుక్కల్ నియోజకవర్గం శాసనసభ్యులు లక్ష్మీకాంతం తో కలిసి మొక్కలు నాటడం జరిగింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి పలు వార్డులు మందు నిల్వ గది పరిశీలించడం జరిగింది. తదుపరి అక్కడే కమ్యూనిటీ సోక్ పిట్ ప్రారంభించనైనది.ఈ కార్యక్రమాలలో ఆర్డిఓ రమేష్ రాథోడ్ డిఎల్పిఓ నాగరాజు పిఆర్ డిప్యూటీ మధుబాబు ప్లాంటేషన్ మేనేజర్ రామ్ నారాయణ తహసిల్దార్ హిమబిందు ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీ ఓ రాము ఏపీవో తులసి రామ్ ఏపీఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్ట్ ల అందజేత




తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం ఆగష్టు 05 : మండలంలోని కల్లేపెల్లి గ్రామానికి చెందిన ఆదర్శ యూత్ సభ్యులు సోమవారం రోజున, గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికి సుమారు 15,000 రూపాయలు విలువ చేసే టై, బెల్ట్ లను అందజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులను పలువురు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆదర్శ యూత్ సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ నియోజకవర్గంలో స్వచ్ఛ ధనం, పచ్చదనం కార్యక్రమంలో

**– నిమగ్నమైన వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు**




తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గంలో ప్రతినిధి ఆగస్టు 5 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో, ఆయా గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర సీ.ఎం. రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు గ్రామాలలో విద్యార్థిని విద్యార్థులతో వీధి వీధిలో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛ ధనం పచ్చదనంపై అవగాహన కల్పించారు, అంతేకాకుండా అన్ని మండల కేంద్రాల్లో, అన్ని గ్రామాల్లో అన్ని శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు ,యువకులు, వివిధ పార్టీల నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటడం, చెత్తాచెదారాన్ని తొలగించడం లాంటి పనులను నిర్వహించారు. అంతేకాకుండా ఇట్టి పథకాన్ని ప్రతి ఇంటి ముందు ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు ఆ మొక్కలు నాటి సంరక్షించి పెద్దవిగా చేయాలని, తమ ఇంటి ముందు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు ఆయాగ్రాముల ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ఇట్టి పథకాన్ని అన్ని శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు యువకులు పాల్గొని విజయవంతం చేయాలని, అంతే కాకుండా ఇ పథకాన్ని విజయవంతం చేస్తామని ఆయా గ్రామాల ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ కూలీలు, వివిధ పార్టీల నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, స్వయం సహాయక గ్రూపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామేశ్వరాలయంలో విశేష అన్నదాన కార్యక్రమము



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,05 : కోరుట్ల పట్టణంలోని కాల్వగడ్డ శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ రామేశ్వరాలయం (బుక్క మల్లప్ప గుడి) లో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం మొదలుపెట్టి 03 సంవత్సరాలు పూర్తియై 04,వ సంవత్సరములోకి అడుగిడుతున్న సందర్భంగా సోమవారం రోజున విశేష అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, శ్రీ అన్నపూర్ణ రామేశ్వర అన్నదాన ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## కాశీనాథ్ మందిరాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 5 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని పురాతన కాశీనాథ్ ఆలయంలో శ్రావణమాస ప్రారంభ సోమవారం పురస్కరించుకుని నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు పట్టణ అధ్యక్షులు నగేష్ సెట్, ఎంబిఆర్ యువసేన అధ్యక్షులు కిరణ్ రావు పాటిల్, తాలూకా కురుమ సంఘం ఉపాధ్యక్షులు మల్గొండ, యువ నాయకులు మహేందర్ గౌడ్, సాయి యాదవ్, సాయి సెట్, నాయకులు భక్తులు తదితరులు ఉన్నారు.

## పాలెం బూరుగు చెరువు లో రైతుల శ్రమదానం



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 5 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలోని బూరుగు చెరువు గత ప్రభుత్వం 2017 సంవత్సరంలో చేపట్టిన మిషన్ కాకతీయ లో భాగంగా కొత్తగా తూము గేట్లను నిర్మించడం జరిగింది 15 రోజుల నుండి చెరువు తూము గేట్ తెరుచుకోకపోవడంతో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు ఈ చెరువు పై ఆధారపడే 500 ఎకరాలు సాగు చేసే చిన్న సన్న కారు రైతులు చెరువు తూము వద్ద నీళ్లను నిలపడానికి శ్రమదానం చేసి మరమ్మత్తులు చేపట్టి బాగు చేయడం జరిగిందని తెలిపారు.

## సిద్దిపేట జిల్లాప్రజావాణికి 50 దరఖాస్తులు

**– జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి (రెవెన్యూ)**



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి లో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రజావాణి వినతులు ఆయా శాఖల అధికారులు అర్జీ దారులు మళ్లీ అర్జీ పెట్టుకోకుండా సత్వరమే పరిష్కరించి న్యాయం చేయ్యాలన్నారు.భూ సంబంధిత, ఇండ్లు, ఆసరా పింఛన్లు మొత్తం దరఖాస్తులు 50 స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో స్వచ్ఛదనం- పచ్చదనం మనందరి బాధ్యత

**– తహశీల్దార్ ఉట్కూరి శ్రీనివాస్ రెడ్డి**

తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం ఆగష్టు 05 బెజ్జంకి మండలం, గుగ్గిళ్ల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామ ప్రత్యేక అధికారి మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి ఎంఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత మనందరి బాధ్యతని, దీనివలన ప్రజలకు కలిగే లాభాలు అర్థమయ్యేలా చెప్పాలని, మొక్కలు నాటే కార్యక్రమమాలు చేపట్టాలని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అలాగే డ్రైడే నిర్వహించి నిలువ ఉన్న నీటిని పారబోయలని, దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. అనంతరం గ్రామంలో విద్యార్థులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వంశీధర్, ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ఓదయ్య, శ్రీనివాస్, కారోబార్ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, అంగన్వాడీ టీచర్లు భారతి, శోభ, ఆశ కార్యకర్త రజిత, సీఏ భాగ్య, లక్ష్మణ్, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మారెడ్డి పల్లెలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం




తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం స్వచ్ఛందనం-పచ్చదనం. కొండపాక మండలం తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో నిర్వహించిన మొదటి రోజు కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ పాల్గొన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం ప్రారంభ సభలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..... ఇది వర్షాకాలం కావున నీటి వల్ల ఎన్నో రకాల సీజనల్ వ్యాధులు ప్రభలుతాయి. ముఖ్యంగా మనం తాగే నీళ్లు ద్వారా, వర్షానికి చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో గుంతలలో నీరు నిలవడం వల్ల చాలా వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయి. వీటి బారిన పడకుండా ఐదు రోజులు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది. ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు ఉంటాయి వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ. మరుగుదొడ్లు లేని కుటుంబాలకు ఈజీఎస్ ద్వారా ప్రతి ఇంటికి కట్టించడం కోసం సాంక్షన్ చేస్తా, ప్రతి ఒక్కరు చేతులు సబ్బుతో కడుక్కోవాలి. ముఖ్యంగా పిల్లలకు ఈ అలావాటు తప్పనిసరి గా చెపించాలి. అలాగే డయేరియా, జాండిల్స్ వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుంది కావునా తాగునీటిని వేడి చేసుకుని తాగాలి. ఈ గ్రామంలో అంగన్వాడి, పాఠశాల, హెల్త్ సబ్ సెంటర్ ఆవరణలో వర్షపు నీరు నిలిచే ప్రాంతంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ఎంపీఓ ను ఆదేశించారు. ఈ కాలంలో డెంగ్యూ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనీ మీ ఇంటి పరిసరాలలో వర్షపు నీరు టైర్లలో, గుంతలలో, బకెట్లో, పాత సామాన్లలో నీరు నిలవడం వల్ల అందులో లార్వా డెవలప్ అయి ఏడు రోజులకు డెంగ్యూ దోమగా మనకు కుట్టి జ్వరం వస్తుందనీ జాగ్రత్తలు వహించాలని గవర్నమెంట్ హాస్పిటల్ లో ఈ వ్యాధికి మంచి చికిత్స ఉంది ప్రైవేట్ ఆస్పత్రిలోకి వెళ్లి అనవసరంగా డబ్బులు వృధా చేసుకోవద్దు అని సూచించారు. ఈ రెండు నెలలు డ్రైడే పాటించాలి. అలాగే ప్రతి ఇంటికి గ్రామ నర్సరిలనుండి ఇచ్చిన మొక్కలను పెట్టి పెరిగే విధంగా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామ మహిళలు, ప్రజాప్రతినిధులు, అధికారుల తో కలిసి ర్యాలిలో పాల్గొన్నారు. కొన్ని ఇండ్ల లోకీ వెళ్ళి పరిసరాలను పరిశీలించారు చుట్టూ ప్రక్కల వర్షపు నీరు లేకుండా చుడాలని సూచించారు. వాటర్ ట్యాంకులు శుభ్రం గా ఉంచుకోవాలని తెలిపారు. గ్రామ నర్సరీలను పరిశీలించారు. వనమహోత్సవంలో భాగంగా ఏపుగా పెరిగిన పండ్ల మొక్కలు, వేప లాంటి మొక్కలను పెట్టాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ వాష్ బేసిన్ ల వద్ద నీరు నిలవకుండా ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలనీ. పాఠశాల ఆవరణలో మహిళలతో కలిసి శ్రమధానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి మండల ఎంపీడీవో, ఎంపీవో, సబ్ సెంటర్ డాక్టర్లు, సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి సిద్దిపేట పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను జిల్లా కలెక్టర్ ఎం.మనూ చౌదరి సందర్శించి వ్యాపారులు కూరగాయలు, ఆకుకూరలు, మేక మాంసం, చేపలను అమ్ముకోవడానికి మరియు హెూల్ సేల్ వ్యాపారులు కూరగాయలు అమ్ముకోవడానికి ప్రభుత్వం కల్పించిన సౌకర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ సెక్రటరీ వెంకటేష్ 5 సంవత్సరాల క్రితం 25 కోట్ల రూపాయలో కూరగాయలు, మటన్ చికెన్, చేపలు మరియు హెూల్ సేల్ గా కూరగాయలను అమ్ముకోడానికి ప్రత్యేకమైన బ్లాక్ లను నిర్మించిందని వ్యాపారులకు వ్యాపారం చేయడానికి అవకాశం కల్పించిందని, మార్కెటింగ్ శాఖ ద్వారా సూపర్వైజర్, సెక్యూరిటీ, సానిటేషన్ వర్కర్స్ 14 మంది ఇందులో విధులు నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మేకలను కోయడానికి స్లాటర్ హౌస్ ఇర్కోడ్ లో ఉన్నదని అడిగి తెలుసుకొని వర్షాకాలంలో పరిశుభ్రతకు అధికప్రాధాన్యత ఇచ్చి మార్కెట్ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని వినియోగదారులకు నాణ్యమైన తాజా కూరగాయలు ఆకుకూరలు, మటన్, చికెన్ మరియు చేపలను మాత్రమే విక్రయించేలా పర్యవేక్షణ చెయ్యాలని అలాగే నిర్ణీత ధరలకు మాత్రమే కూరగాయలు. హెూల్ సేల్ అమ్మకాలు జరిగేలా చూడాలని మార్కెటింగ్ సెక్రెటరీ ని ఆదేశించారు. ఏదైనా సమస్యలు ఉంటే కలెక్టర్ ధ్రుష్టికి తీసుకు రావాలని చూసించారు

## ప్రొసిడింగ్ పత్రాలను అందజేసిన బిజెపి ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,05 : కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామ పద్మశాలి సంఘానికి ఎంపి నిధుల నుండి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ 04 లక్షల 50 వేల రూపాయలను మంజూరు చేశారు. బిజెపి ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ సోమవారం పద్మశాలి సంఘ నేతలకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘ నాయకులు మాట్లాడుతూ నిధుల మంజూరుకు కృషి చేసిన రుద్ర శ్రీనివాస్ కు కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైడిమడుగు పద్మశాలి సంఘం అద్యక్షులు కట్కం గంగాదర్, ఉపాధ్యక్షులు పిన్నంశెట్టి శంకర్, కార్యదర్శి నందగిరి ఉమేశ్వర్, యువజన సంఘం అద్యక్షులు చిలువేరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**–సిద్దిపేటజిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి**



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధిప్రభుత్వం గ్రామాలు, పట్టణాలలో పచ్చదనం పరిశుభ్రత పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మొదటి రోజు మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని విద్యార్థులతో కలిసి పచ్చదనం పరిశుభ్రత పై నినాదాలు చేస్తూ గ్రామం మొత్తం తిరిగి పల్లె ప్రకృతి వనంలో విద్యార్థులు, గ్రామ ప్రజలనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పచ్చదనం–పరిశుభ్రత ప్రజలు అందరి బాధ్యత అని, స్వచ్ఛదనం–పచ్చదనం అనే కార్యక్రమం ద్వారా పరిశుభ్రత మరియు పచ్చదనం వలన కలిగే లాభాలను ప్రజలకు తెలియచెప్పి ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు మరియు మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిది అని చెత్తను ఏరివేయడానికి గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్స్ తో పాటు ట్రాక్టర్లు అందుబాటులో ఉన్నాయని ఇంటింటికి తిరిగి తడి పొడి చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్లలో వేరుచేసి వర్మి కంపోస్టు తయారుచేసి రైతులకు అందించడం జరుగుతుందని అన్నారు. తద్వారా వ్యాధులు కూడా ప్రభలే అవకాశాన్ని నిరోధించగలుగుతాము అన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. మిషన్ భగీరథ పైపుల ద్వారా శుద్ధమైన త్రాగునీటినీ సరఫరా చేస్తున్నామని ప్రజలు వాటిని తాగాలని అన్నారు. వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి, క్లోరినేషన్ చేస్తూ అధికారులు నీరు కలుసితం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి కలుషితం వలన డయేరియా లాంటి వ్యాధులు వస్తాయి కాబట్టి ప్రజలు బయటకు వెళ్ళినప్పుడు కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని అన్నారు. నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులకు కారణం వస్తుంది కాబట్టి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, ఫ్రైడే నాడు డ్రైడే నిర్వహించి నిలువ నీటిని పారబోయాలని అన్నారు.పల్లె ప్రకృతి వనంలో 5 నిమిషాలు తిరిగితే అడివిలో తిరిగిన ఫీలింగ్ వచ్చిందని చెట్ల వలన ఎంతో చల్లగా ఉందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. గ్రామం నర్సరీలో కావలసినన్ని ముక్కలు అందుబాటులో ఉన్నాయని స్కూల్స్ ఇతర ప్రభుత్వ సంస్థలు, రోడ్లకు ఇరువైపులా మరియు కమ్యూనిటీ ప్లాంట్లను దాంతోపాటు ప్రతి ఇంటి ఆవరణలో మెుక్కలను నాటాలని అన్నారు.పాఠశాల విద్యార్థులు ఏదేని బర్త్డే లేదా ఇతర అకేషన్లలో ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షిస్తే మీరు స్కూల్ నుండి బయటకు వెళ్ళేటప్పుడు పెరిగి పెద్దగైతాయని అన్నారు. స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమం పైన పాఠశాలలో నిర్వహించే ఉపన్యాసం, వక్తృత్వం పోటీల్లో అందరూ పాల్గొనాలనీ. అదేవిధంగా క్రీడా స్ఫూర్తితో పచ్చదనం స్వచ్ఛతనం కార్యక్రమంలో కూడా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని, ఈ స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అఫ్జల్, ఏపిఎమ్ బ్రహ్మాచారి, పంచాయతీ సెక్రెటరీ, పాఠశాల హెచ్, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం సిద్దిపేట హరితవణం.

**–సిద్దిపేట ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ప్రేరణలి.**



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధిరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం సిద్దిపేట పట్టణంలో అన్ని వార్డులలో ఉదయం 9 గంటలకు ప్రారంభించి నిర్వహించడం జరిగింది. చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు ,వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు ,ఇంచార్జ్ కమిషనర్ ప్రేరణ 31,16,32,33,34 వార్డులలో కౌన్సిల్ సభ్యులతో కలిసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించటం జరిగింది.స్థానిక నాయకులు, ఎస్ హెచ్ జి సభ్యులతో,యూత్ & వార్డు సభ్యులు పట్టణ ప్రజలతో కలిసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. వార్డులలో పర్యటిస్తు పట్టణ ప్రజలకు చెత్తను తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేసి ఇవ్వాలని అవగాహన కల్పిస్తూ వార్డులో అక్కడక్కడ ఉన్నటువంటి చెత్తను తొలగించడం జరిగింది. వార్డులలో పట్టణ ప్రజలు సైతం స్వచ్ఛందంగా పాల్గొంటూ శ్రమదానం చేస్తూ పిచ్చి మొక్కలు, చీదు ,చెత్త తొలగించడం జరిగింది. జనసాంద్రత ప్రదేశాల శుభ్రత మనందరి బాధ్యత, మన వీధి అద్దంలా ఉంటే మన ఆనందానికి హద్దులు ఉండవు, చెత్త సమస్యను పరిష్కరిద్దాం తెలుగు రాష్ట్రంలో పరిశుభ్రత వెలుగులు విరజిమ్ముదాం అంటూ పలు స్లోగన్లతో కూడిన ప్లే కార్డ్ లను ప్రదర్శిస్తూ ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఎర్ర చెరువు కట్టమీద ఉన్నటువంటి ప్లాస్టిక్ కవర్ లను , పేపర్ , పిచ్చి మొక్కలు తొలగించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దోమలు, ఈగల వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపిస్తాయని కావున మన ఇంటిని మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మన ఇంట్లో ఉండే నీటి హౌజ్ లలో, పూల కుండీలలో మరియు ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అలా నీరు నిలువ ఉండడం వలన వాటిలో దోమ లార్వా వృద్ధి చెందుతుందని తద్వారా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపిస్తాయని కావున ఎప్పటికప్పుడు వాటిని శుభ్రం చేసుకోవాలని అవగాహన కల్పించారు. వార్డులోని ప్రజల ఇళ్ళ వద్దకు వెళ్లి ప్రతిరోజు ఇంటి వద్దకు మున్సిపల్ చెత్త వాహనం వస్తుందా, మీరు చెత్తను వేరు చేసి ఇస్తున్నారా, రోజు ఉదయాన్నే నల్లాలు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ వలన జరిగే అనర్థాలను వారికి వివరించి ప్లాస్టిక్ ను వాడకూడదని దాని వలన క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని మనం కూరగాయల మార్కెట్ కు లేదా బయటికి వెళ్లినప్పుడు మన వెంట జ్యూట్ బ్యాగ్ లు, టిఫిన్ బాక్సులు గాని వెంట తీసుకువెళ్లాలని ప్రజలకు అవగాహన కల్పించారు.పట్టణంలో ఇప్పటికే అన్ని వార్డులలో అందుబాటులోకి తీసుకొచ్చినటువంటి స్టీల్ బ్యాంకులను పట్టణ ప్రజలు అన్ని శుభకార్యాలకు స్టీల్ బ్యాంకులను సద్వినియోగం చేసుకుంటున్నారని మిగతా వారు కూడా ప్లాస్టిక్ ప్లేట్లను, గ్లాస్ లను నిషేధిస్తూ ఇట్టి స్టీల్ బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్పటికే సిద్దిపేట పట్టణం ఎన్నో అవార్డులను పొందిందని సిద్దిపేటను స్వచ్ఛ సిద్దిపేట గా తీర్చి దిద్దుతూ మరిన్ని అవార్డులను పొందుటకు అందరూ కృషి చేయాలని , ఎక్కడలేని విధంగా మహిళల ఆరోగ్యం కొరకై సిద్దిపేట పట్టణంలో ఋతు ప్రేమ కార్యక్రమం సైతం నిర్వహించామన్నారు. పట్టణంలో వీధి కుక్కల బెడద తగ్గించుటకు అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రంలో వీధి కుక్కలకు జనన నియంత్రణ చేయడం జరుగుతుందని, చిన్న పిల్లలను ఒంటరిగా బయటికి పంపకూడదని , అవగాహన కల్పించారు.అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత , సీజనల్ వ్యాధుల పట్ల వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్నటువంటి చెత్తను ఇంచార్జ్ కమిషనర్ ప్రేరణ విద్యార్థులతో మరియు ఉపాధ్యాయులతో కలిసి చెత్తను తొలగించటం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,కౌన్సిల్ సభ్యులు ప్రజాప్రతినిధులు మరియు మున్సిపల్ అన్ని విభాగాల ఉన్నతాధికారులు & సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 5:కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ సోమవారం ఉదయం జుక్కల్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆటెండర్ రిజిస్టర్ పరిశీలించడమే కాకుండా విద్యాబోధన,పాఠశాలలు ఉన్న అన్ని సౌకర్యాలు పట్ల విద్యార్థినిలకు అడిగి తెలుసుకున్నారు దీంతోపాటు అమ్మ ఆదర్శ పాఠశాలలు భాగంగా జరిగిన పనులను ప్రత్యేక అధికారి అశ్వినితో అడిగి వివరాలు తెలుసుకున్నారు, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఆదేశించారు.

# కేరళ వరద బాధితులకు విరాళాలు సేకరిస్తున్న సిపిఎం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 5):కేరళ వరద బాధితులకు సాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డిమండల ఎంపీడీవో విరాళం అందజేశారు.

కేరళ రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా కొండ చర్యలు విరిగిపడి గ్రామాలకు గ్రామాలే నిర్వాసితులైన కేరళ గ్రామ ప్రజలకు ఆర్థిక విరాళాలు సేకరించాలని సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బల్మూర్ మండల కార్యదర్శి ఎం.శంకర్ నాయక్ మాట్లాడుతూ కేరళ రాష్ట్ర వయానాడు వరద బాధితులకు బల్మూర్ మండల కేంద్రంలోని షాప్ టు షాపు ప్రభుత్వ కార్యాలయాలు తిరిగి విరాళాలు 4500 సేకరించారు. సేకరించిన విరాళాన్ని రాష్ట్ర కమిటీ ద్వారా కేరళ రాష్ట్రానికి విరాళాలు జమ చేసి పంపిస్తామని అన్నారు.కేరళ రాష్ట్రంలోని వయానాడులో నిర్వాసితులైన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్థిక సహాయాన్ని అందించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై అపనిందలు వేయడం సరైన ధోరణి కాదని విపత్తు వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఎండి లాల్ మమ్మద్, గ్రామ కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు భారీ మామ్, మధు, మాసయ్య, తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛ దనం పచ్ఛదనం కార్యక్రమం











తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 5:బీబీ పేట గ్రామంలో గ్రామస్థాయి ఉద్యోగులు ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో గ్రామం లో ర్యాలీ గా వెళ్లి కలియతిరిగారు. ప్రభుత్వ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పనులు కొనసాగిస్తామని తెలిపారు.మండల ప్రత్యేక అధికారి నిత్యానంద, బిబి పేట గ్రామం ప్రత్యేక అధికారి పవన్ కుమార్, ఏం పీడి ఓ పూర్ణచ%శీ%ద్రోదయ, కుమార్, ఎంపీవో కృష్ణ, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఐకేపీ వివోస్, అంగన్వాడి టీచర్లు, ఆశావర్కర్లు, ఏ ఎన్ యం, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మహాత్మ జ్యోతిరావు పూలే విద్యార్థులు ఎంపిక..



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి.ఈనెల 2 వ తేదీన నారాయణపేటలో జరిగిన అథ్లెటిక్స్ ఎంపికలో మక్తల్ మక్తల్ మహాత్మా జ్యోతి రావు పూలె బాలికల పాఠశాల విద్యార్థులు హైదరాబాద్ సరూర్ నగర్లో జరిగే రాష్టస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు 6 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ రేవతి విలేకరులకు తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు గీత, కృష్ణవేణి, పి ఈ టి రమణమ్మ పాల్గొన్నారు.

# మానవ మనుగడకు పర్యావరణము కీలకం: జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు.









తెలంగాణ కెరటం ఆగస్టు 5 మానవ మనుగడకు పర్యావరణం కీలకం అని జూకల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అన్నారు. సోమవారం నాడుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5 రోజుల "స్వచ్ఛధనం – పచ్ఛధనం" కార్యక్రమాన్ని జుక్కల్ మండల కేంద్రంలో మొక్కలు నాటి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 5 నుండి 9 వ తేదీ వరకు ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన "స్వచ్ఛదనం – పచ్ఛదనం" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలను అధికారులను కోరారు. నియోజకవర్గంలోని మండల కేంద్రాలతో పాటు, అన్ని గ్రామాల్లో చెత్తను తొలగించి, మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు..ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకంతో వచ్చే దుష్ప్రభావాలపై అవగాహన ప్రజలకు కల్పించాలన్నారు. పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు..ప్రజా ప్రతినిధులతో పాటు, యువజన స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు.. వన మహోత్సవం ద్వారా ఖాళీ స్థలంలో మొక్కలు నాటాలని. మానవ మనుగడకు పర్యావరణమే కీలకమని, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి స్వచ్ఛధనం – పచ్ఛధనం దోహదపడుతుందని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు.మండల కేంద్రంలోని పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించారు.. ప్రభుత్వ ఆసుపత్రిని పర్యవేక్షించి ప్రజలకు అందుతున్న వైద్య సేవల పట్ల రోగులను అడిగి తెలుసుకున్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కావాల్సిన మందులు ప్రజలకు అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్, అటవీశాఖ అధికారులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి.

**–సోమశిలలో మొక్కలు నాటిన మంత్రి.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 5):ఆధ్యాత్మిక క్షేత్రం సోమేశ్వరాలయాన్ని పర్యాటక హబ్ తీర్చిదిద్దుతున్నట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం– పచ్ఛదనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం సొమశిలలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంత్రి జూపల్లి కోరారు. మొక్కలు పచ్చదనంతో పాటు వ్యాధుల నుంచి కాపాడుతాయని, తమ ఇంటి పరిసరాలతో పాటు గ్రామ, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్లు, రోడ్లను శుభ్రం చేయడం, మరుగుదొడ్లు లేని ఇళ్లను గుర్తించడం, ఇళ్లలోని చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్లకు పంపడం వంటి వాటిపై అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు.కృష్ణ నది తీరాన శా స్త్రోక్తంగా కృష్ణమ్మకు మంత్రి జూపల్లి ప్రత్యేక పూజలు చేసి జల హారతినిచ్చారు. అంతకుముందు సోమేశ్వర స్వామివారిని మంత్రి జూపల్లి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సోమశిల వద్ద పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలు, చేపట్టాల్సిన పనులు, అంచనాలు, ప్రణాళికల రూపకల్పనపై అధికారులతో చర్చించారు.

**–సోమేశ్వర ఆలయాన్ని పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతాం.**

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ 365 రోజులు కృష్ణనది పరివాహక ప్రాంతంలో నీళ్లతో నిండుగా ఉండాలని, గోదావరి జలాలు కృష్ణమ్మ ఒడిలో చేరాలని భగవంతుని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా ఇవాళ సోమశిలను సందర్శించినట్లు తెలిపారు. కృష్ణ, గోదావరి పరివాహక ప్రాంతాలను టూరిజం హాబ్ లుగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. పర్యాటక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి.. పర్యాటకులను ఆకర్శించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, మౌలిక వసతుల కల్పనపై పూర్తిగా అధ్యయనం చేస్తున్నాయని అన్నారు. పాశ్చత్య దేశాల్లో వారాంతాల్లో మానసిన ఆహ్లాదం కోసం పర్యాటక ప్రాంతాలను సందర్శించి సెద తీరుతారని, భారతదేశంలో, మన తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ప్రకృతి రమణీయ ప్రాంతాలు ఉన్నప్పటికీ.. పర్యాటకులను ఆకర్శించేందుకు సరియైన చర్యలు తీసుకోకపోవడం వల్ల పర్యాటకాభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని చెప్పారు. సీయం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎకో, టెంపుల్, మెడికల్ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. త్వరలోనే నూతన పర్యాటక విధానాన్ని తీసుకువస్తామని అన్నారు. పర్యాటక అభివద్ధి వల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరగడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సంతోష్ బదావత్, పర్యాటక, పురావాస్తు శాఖ అధికారులు పాల్గొన్నారు.



# వివేక్ వెంకటస్వామికి పాలాభిషేకం చేసిన బండి సదానందం యాదవ్



తెలంగాణ కెరటం, ఆగస్టు 05, మందమర్రి మందమర్రి మున్సిపాలిటీ పరిధి లో మారుతీ నగర్ లోని 23వ వార్డు లో త్రాగు నీరు, కరెంటు సదుపాయం కల్పించేందుకు కృషి చేసిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫొటోకు కాలనీ వాసులు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10ఏళ్ళు మారుతీ నగర్ లో త్రాగు నీరు, కరెంటు, రోడ్లు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గారి దృష్టికి సమస్య లు తీసుకవే ల్లినట్లు చెప్పారు. ఆయన స్పందించి మొదట త్రాగు నీటి సరఫరా, తర్వాత కరెంటు సౌకర్యం కల్పించేందుకు ఎమ్మెల్యే కృషి చేశారని పేర్కొన్నారు. ఆయనకు ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి పెద్ద పెల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు.

# వెల్టూర్ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై ర్యాలీ ప్రదర్శన.

**-కాలనీలలో తిరుగుతూ పర్యావరణంపై అవగాహన.**

**-ప్రతిఒక్కరు చెట్లను పెంచి పర్యావరణను కాపాడాలని సూచన.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 5):నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామ పెద్దలు రాజకీయ నాయకులు స్వచ్చతనం పచ్చదనం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని పలు కాలనీలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో పలు కాలనీల వెంబడి తిరుగుతూ పర్యావరణం కాపాడడం కోసం, చెట్లు పెంచేందుకు, సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇట్టి కార్యక్రమం పై మొదటి రోజు గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించి అనంతరం గ్రామ పంచాయితీ ఎదురుగా గ్రామ నాయకులు, గ్రామ స్థాయి వివిధ శాఖల అధికారులు చెట్లను నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు గుండెమోని లింగమయ్య, రాగి వేణుగోపాల్ రెడ్డి, బూషిరాజ్ మల్లయ్య, గోస్కే బాలరాజు, గుద్దటి బాలరాజు, ప్రహ్లాద్, శ్రీనివాస్ రెడ్డి, సమ్మదు, శ్రీను , లింగమయ్య మరియు ప్రైమరీ స్కూల్, జెడ్పీ హైస్కూల్ రవి శేఖర్, వెంకటయ్య మరియు ఉపాధ్యాయ బృందం, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నవ్య, రాధభాయ్ ఆశా వర్కర్స్ జ్యోతి, పద్మ, చంద్రకళ, మరియు అంగన్ వాడి టీచర్స్ బాలమని, వేదవతి రజిత, మరియు మహిళా సంఘం వెల్టూర్ గ్రామ సీసీ జైహింద్, వివో ఏ లు నిర్మల, బాలస్వామి, విద్యుత్ శాఖ అధికారి శంకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది లాలు గౌడ్ సైదులు లక్ష్మమ్మ, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు అరికట్టాలి

**-PYL జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వర్ ప్రతాప్**



జిల్లావ్యాప్తంగా వర్షాకాలం వర్షాలకు ప్రజల అనారోగ్యాలకు గురికాకుండా గ్రామాల్లో సీజనల్ వ్యాధుల క్యాంపులు నిర్వహించాలని కోరారు ప్రగతిశీల యువజన సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వర్ ప్రతాప్‌లిఈ సందర్భంగా జిల్లా డిఎంహెచ్ఓ అధికారి సౌభాగ్య లక్ష్మి కి వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో వర్షాలు పడి సీజనల్ వ్యాధులు ప్రబలించే అవకాశం ఉన్నందున జిల్లావ్యాప్తంగా క్యాంపులు నిర్వహించి ప్రజలకు సరైన వైద్యం అందించాలని కోరారు .గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిస్థాయిలో మందులు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో 24 గంటలు డాక్టర్లు ఉండేటట్టు క్యాంపులు నిర్వహించాలని వారు కోరారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేసి ప్రజలకు సరైన వైద్యం అందించాలని కోరారు. అట్లాగే గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ సబ్ సెంటర్లో పూర్తిస్థాయిలో మందులు ఏఎన్ఎంలకు అందుబాటులో ఉండేటట్టు చేసి పూర్తిస్థాయిలో వర్షాకాలంలో గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా వైద్య శాఖ అధికారులు క్యాంపులు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సలీం. జిల్లా కార్యవర్గ సభ్యులు బాలు అంబటి అంజి . సిబి ఆంజనేయులు పాల్గొన్నారు.

# స్వచ్ఛధనం -పచ్చధనం కార్యక్రమం లో పాల్గొన్న మండల స్పెషల్ అధికారి



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 5):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5 రోజుల స్వచ్ఛధనం -పచ్చధనం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్భంగా సోమవారం నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బలమూరు మండల కేంద్రంలో బల్మూర్ గ్రామ ప్రత్యేక అధికారి గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. అందులో ప్రజలు, విద్యార్థులు ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటాలని అవగాహన కల్పిసన్తూ భారీ ర్యాలీ నిర్వహించారు, ఒకప్పుడు వనపర్తి చుట్టూ వేల ఎకరాలలో అడవి ఉండేదని అన్నారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇపుడు అంతరిచిపోయిందని. ఫారెస్టులో మొక్కలను నాటాలని అని తెలియచేశారు.

తెలంగాణ రాష్ట్రంలో అటవీ విస్తిరణ శాతం తక్కువ ఉండడం వల్ల వర్షపాతం చాలా తక్కువగా ఉంది కావున మొక్కలను నాటి విస్తీర్ణ శాతం పెంచినట్లయితే వర్షపాతం బాగుంటుందని తెలియజేశారు.


ఈ కార్యక్రమంలో బల్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్రెడ్డి వెంకటరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు మాజీ ఎంపిటిసి ఖదీర్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మిన లారీ నా పేరున ఉండి తీవ్రంగా నష్టపోయా.

**- డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాకుండా పోయింది..**

**- సమస్య పరిష్కారానికి అధికారులు లంచం అడుగుతున్నారు..**

**- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మహమ్మద్ ఇబ్రహీం.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 5:గతంలోనే అమ్మిన లారీ ఇప్పటికీ నా పేరుతోనే ఉండడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నానని రామాయపేట పట్టడానికి చెందిన మహ్మద్ ఇబ్రహీం ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరంలో ఏపీ 26 టి 65 75 నెంబర్ తో కామారెడ్డి శ్రీ రామ్ ఫైనాన్స్ లో లారీ తీసుకున్నానని, ఆ లారీని ఫైనాన్స్ వాళ్లు ఇతరలకు విక్రయించారని తెలిపారు.కానీ ఆ లారీ ఇప్పటికీ ఆర్టిఏ రికార్డుల్లో తన పేరుతోనే ఉన్నదని, అందువల్ల తాను తీవ్రంగా నష్టపోతున్నట్లు వివరించారు.తనకు సొంత ఇల్లు లేదని,తన పేరుతో లారీ ఉండడం వల్ల డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేకపోతున్నట్లు అధికారులు తెలిపారన్నారు. ఆర్టిఏ రికార్డుల్లో తన పేరు తొలగించాలని అంతకుమునుపే ఆర్టిఏ అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. సమస్య పరిష్కారం కావాలంటే మధ్యవర్తులతో రావాలని అధికారులు సూచిస్తున్నారని, మధ్యవర్తుల దగ్గరికి వెళితే లంచం అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఓ మధ్యవర్తి ద్వారా ఓ అధికారికి రూ.4,800 చెల్లించినట్లుగా తెలిపారు.తన పేరుతో లారీ ఉండడం వల్ల ప్రభుత్వ పథకాలు నష్టపోతున్నానని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాకుండా పోయిందని, జిల్లా కలెక్టర్ స్పందించి తన పేరుతో ఉన్న లారీని ఆర్టిఏ రికార్డులో నుండి తొలగించి, తన వద్ద లంచం డిమాండ్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 5:మెదక్ జిల్లా రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం శ్రమదానం నిర్వహించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు పరిసర ప్రాంతాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ హిమ జ్యోతి మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో గొప్పదని కొని ఆడారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాగౌడ్ కళాశాల అధ్యాపకులు బాల ప్రకాష్ సురేందర్ రెడ్డి శ్రీనివాస్ బాబురావు ఆంజనేయులు పాల్గొన్నారు.

# మీ పీఎఫ్ బ్యాలెన్స్ తెలుసుకోండిలా

వెబ్‌సైట్‌కు వెళ్లి మీ పీఎఫ్ బ్యాలెన్స్ వివరాలు తెలుసుకోవచ్చు. అందులో అవర్ సర్వీసెస్‌లోని మెంబర్ పాస్‌బుక్ విభాగంలోకి వెళ్లాలి. ఆ తర్వాత యూఏఎన్ నంబర్, పాస్‌వర్డ్ ఎంటర్ చేయడానికి మరో పేజీకి రీడైరెక్ట్ అవుతుంది. అక్కడ వివరాలు ఎంటర్ చేసి మీ ఖాతా వివరాలు తెలుసుకోవచ్చు. లేదంటే మీ రిజిస్టర్డ్ మొబైల్ నుంచి 011-22901406 నంబర్‌కి మిస్డ్ కాల్ ఇచ్చి కూడా తెలుసుకోవచ్చు.




# మక్తల్ పురపాలక సంఘ - కార్యాలయంలో స్వచ్ఛదనం పచ్చదనం.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి.సోమవారం రోజున ఉదయం 09.00 గంటలకు "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమం భాగంగా వివిధ అంశములపై కుక్కల బెడద, సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై జరిగే దుష్పరిణామాలపై, తడి చెత్త, పొడి చెత్త వేరుచేయడం, మొక్కలు నాటుట, సీజనల్ వ్యాధులపై అన్నీ వార్డులలో మరియు పాటశాలలో అవగాహన కార్యక్రమము, ర్యాలీలు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమ ర్యాలీలలో వార్డు సభ్యులు, మున్సిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ వెంకటేష్ శెట్టి,డి వై ఎస్ ఓ. సంభందిత వార్డు ఆఫీసర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, మెప్మా ఆర్.పి లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, సంభందిత వార్డు ప్రజలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పేటలో స్వచ్ఛదనం - పచ్చదనం ర్యాలీ

**-జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ మాంక్ మిట్టల్.**



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. నారాయణపేట జిల్లా కేంద్రంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమానికి సంబంధించిన ర్యాలీ అట్టహాసంగా కొనసాగింది. ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నారాయణపేట మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ర్యాలీని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ సెంటర్ చౌక్, పాత బస్టాండ్ మీదుగా సత్యనారాయణ చౌరస్తా వరకు కొనసాగింది. అంతకు ముందు ర్యాలీని ప్రారంభించిన స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, యువత కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, ఇంజనీర్ మహేష్ , కౌన్సిలర్లు మహమ్మద్ సలీం, జొన్నల అనిత, బండి రాజేశ్వరి, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత:ఎంపిడిఓ రవీందర్ రెడ్డి, తాశీల్దార్ శేఖర్




తెలంగాణ కెరటం ఆగష్టు 05 దర్మపురి నియ్జోజక వర్గ ప్రథినిది తెలంగాణ ప్రభుత్వం గ్రామాలు, పట్టణాలలో పచ్చదనం పరిశుభ్రత పెంపొందించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఎండపల్లి మండలాలో ఎంపిడిఓ రవీందర్ రెడ్డి తాశీల్దార్ శేఖర్ లు మండల స్పెషల్ ఆఫీసర్ జై సింగ్ తో కలిసి మండలాలలోని రాజరాంపల్లి ఎండపల్లి వెల్గటూర్ గ్రామాలతో పాటు ఎంపిఓ జక్కుల శ్రీనువాస్ ఉమ్మడి మండలాలలోని పాతగూడూర్ గొడిశెలపేట్ వెన్నక్కట్రాపేట్ గ్రామాలను సందర్శించారు గ్రామస్తులతో కలిసి పచ్చదనం పరిశుభ్రత పై నినాదాలు చేస్తూ గ్రామం మొత్తం తిరిగి పల్లె ప్రకృతి వనంలో గ్రామ పంచాయితీ లలో ప్రజలనుద్దేశించి ఎంపిడిఓ రవీందర్ రెడ్డి,తాశీల్దార్ శేఖర్ లు మాట్లాడుతు పచ్చదనం-పరిశుభ్రత ప్రజల అందరి బాధ్యత అని, స్వచ్ఛదనం-పచ్చదనం అనే కార్యక్రమం ద్వారా పరిశుభ్రత మరియు పచ్చదనం వలన కలిగే లాభాలను ప్రజలకు తెలియచెప్పి ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు మండల కేంద్రాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు మరియు మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిది అని చెత్తను ఏరివేయడానికి గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్స్ తో పాటు ట్రాక్టర్లు అందుబాటులో ఉన్నాయని ఇంటింటికి తిరిగి తడి పొడి చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్లలో వేరుచేసి వర్మి కంపోస్టు తయారుచేసి రైతులకు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

పరిశుభ్రత ద్వారా వ్యాధులు కూడా ప్రభలే అవకాశాన్ని నిరోధించగలుగుతాము అన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. మిషన్ భగీరథ పైపుల ద్వారా శుద్ధమైన త్రాగునీటినీ సరఫరా చేస్తున్నామని ప్రజలు వాటిని తాగాలని అన్నారు. వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి, క్లోరినేషన్ చేస్తూ గ్రామపంచాయితీ సెక్రటరి అధికారులు నీరు కలుసితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేసించారు త్రాగునీటి కలుషితం వలన డయేరియా లాంటి వ్యాధులు వస్తాయి కాబట్టి ప్రజలు బయటకు వెళ్ళినప్పుడు కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని అన్నారు. నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా జ్వరలు లాంటి వ్యాధులకు కారణం వస్తుంది కాబట్టి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, ఫ్రైడే నాడు డ్రైడే నిర్వహించి నిలువ నీటిని పారబోయాలని అన్నారు.చెట్ల వలన ఎంతో చల్లగా ఉందని వర్షలు సంవృద్దిగా కురుస్తాయని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. గ్రామం నర్సరీలో కావలసినన్ని ముక్కలు అందుబాటులో ఉన్నాయని స్కూల్స్ ఇతర ప్రభుత్వ సంస్థలు, రోడ్లకు ఇరువైపులా మరియు కమ్యూనిటీ ప్లాంట్లను దాంతోపాటు ప్రతి ఇంటి ఆవరణలో

మొక్కలను నాటాలని వాటిని సంరక్షించాలని అన్నారు.పాఠశాల విద్యార్థులు గాని గ్రామస్తులు యువకులు ఏదేని బర్త్డే లేదా ఇతర అకేషన్లలో ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పైన పాఠశాలలో నిర్వహించే ఉపన్యాసం, వకృత్వం పోటీల్లో అందరూ పాల్గొనాలనీ.

అదేవిధంగా క్రీడా స్పూర్తితో పచ్చదనం స్వచ్ఛతనం కార్యక్రమంలో కూడా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని, ఈ స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని అన్నారు.ప్లాస్టిక్ నిశేదం పై పై అవగహనం కల్పించారు అనంతరం మొక్కలు నాటారు . ఈ కార్యక్రమంలో మండల వెటర్నరి డాక్టర్ శ్రీప్రియ ఐసిడిఎస్ సూపర్ వైజర్ అండాలు తాజ మాజీ సర్పంచ్ మేర్గు మురళిగౌడ్ తాజమాజీ ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి

ఆయాగ్రామాల పంచాయితీ సెక్రెటరీ,లు ఆశాలు అంగన్ వాడి టీచర్లు , మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ తప్పిదాలతోనే భూ సమస్యలు





తెలంగాణ కెరటం:కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 5సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కంగ్టి గత ప్రభుత్వం అవలంబించిన తప్పుడు విధానాలతోనే రాష్ట్రంలో అనేకమంది రైతులు, సామాన్య ప్రజలు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండల అభివృద్ధి కార్యాలయంలో "ప్రజావాణి" కార్యక్రమంలో భాగంగా కంగ్టి కి విచ్చేసిన ఎమ్మెల్యే మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మండల స్థాయి అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని చౌకన్ పల్లి గ్రామానికి చెందిన రైతు గొల్ల పండరీ తన వారసత్వంగా వచ్చిన 27 ఎకరాల భూమి లో నుండి 4ఎకరాల భూమి ధరణి రాగానే మాయం అయింది అని వాపోయారు.9 ఏండ్లుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న, చివరాఖరికి కలెక్టర్కు ఫిర్యాదు చేసిన తన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సర్దార్ తండా చెందిన గోతి రాయిలా తన 33 గుంటల భూమి ధరణి లో చూపించడం లేదని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన కావడం లేదని తన సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గాజుల పాడ్ తో పాటు తదితర గ్రామాల ధరణి భూ బాధితులు తమ భూ సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మెల్యే ను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల రైతులకు వచ్చిన భూ సమస్యల విషయంలో అప్పటి రెవెన్యూ అధికారులు పూర్తి తప్పిదం అని అన్నారు.బాధితుల నుంచి వివరాలు తెలుసుకునేందుకు అధికారులు ఆయా గ్రామాలకు వెళ్లాలని వారితో మాట్లాడాలని తెలిపారు. ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని గత పాలకులు అధికారులు ఎన్నో పొరపాట్లు చేశారని ఆయన అన్నారు. కంగ్టి మండలంలో గత ప్రభుత్వం హయాంలో పుట్టగొడుగుల్లా వెంచర్ల వెలిశాయి అని,వాటి అభివృద్ధికి గత పాలకులు, అధికారులు సహకరించారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో రైతుల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. మండలంలో అక్కడక్కడా ప్రభుత్వ భూమిని అధికారులకు అక్రమార్కులకు కట్టబెట్టినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వ భూమి వివరాలు సేకరించాలని కంగ్టి మండల తహసీల్దార్ కు ఆదేశించారు.అసలు పట్టాదారులను కాదని అనర్హులకు భూమి పట్టా చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని పూర్తి ప్రక్షాళన చేసే విధంగా చర్యలు తీసుకుంది కావున రైతులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, త్వరలోనే భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు. గతంలో పటేల్ పట్వారి వ్యవస్థ గ్రామాల్లో ఉన్నప్పటికీ ఇలాంటి భూ సమస్యలు లేవని ఆ వ్యవస్థ రద్దు కావడం ధరణి రావడంతోనే అనేక భూ సమస్యలు పెరిగాయి అన్నారు. త్వరలో కంగ్టి మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూమి వివరాలు తెలియజేయాలని కంగ్టి తహసిల్దార్ కు ఆదేశించారు.ఏపీజీవీబీ బ్యాంకు ను సందర్శించిన ఎమ్మెల్యేమండల కేంద్రంలోని ఏపీవీజీబీ బ్యాంకు ను సందర్శించిన ఎమ్మెల్యే సంజీవ రెడ్డి బ్యాంకు మేనేజర్ కలిసి 2 దాఫల రుణమాఫీ లో రైతుల ఇబ్బందులు పై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం గురించి ఎంత కష్టం ఉన్న భరించి రైతులకు రుణమాఫీ చేసాం అని, కొన్ని చోట్లా రైతులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని నా వద్దకు వస్తున్నారని అన్నారు. ఇక పై ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని బ్యాంకు అధికారులను కోరారు.ప్రజావాణి అనంతరం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. అదేవిధంగా "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా గురుకుల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏ డి ఏ నూతన్ కుమార్, ఎమ్మార్వో విష్ణుసాగర్, ఎంపీడీవో సత్తయ్య, డిప్యూటీ తాసిల్దార్ జుబేర్, ఎంపీ ఓ సుభాష్, ఎస్ఐ విజయ్ కుమార్ ఆయా శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు

# సుగంధ ద్రవ్యాలతో రుద్రాభిషేకం దత్తాత్రేయ స్వామి మందిరం ఖేడ్



తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 5 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం నందు శ్రావణమాసం సందర్భంగా ఉదయం గణపతి పూజ మరియు విశేష సుగంధ ద్రవ్యాలతో రుద్రాభిషేకం రుద్ర హెూమం, మహా పూర్ణహుతి కార్యక్రమాలు శ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాశీనాథ్ ,హనుమాన్లు సేట్ ,కౌన్సిలర్ వివేక్ ,కృష్ణమూర్తి,దత్తు సెట్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బాల్య మిత్రునికి చేయూత అందించిన స్నేహితులు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,05 : గత నాలుగు సంవత్సరాల క్రితం మతిస్థిమితం కోల్పోయి తప్పిపోయి తిరిగి సొంత ఇంటికి వచ్చిన కోరుట్ల పట్టణానికి చెందిన కటకం రమేష్ కు చేదోడుగా 1998-99 సంవత్సర పదవ తరగతి విద్యార్థులు, బాల్య మిత్రులు నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు, 35 వేల రూపాయల నగదును కాంగ్రెస్ నాయకులు అన్నం అనిల్, 32,వ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణల సమక్షంలో సోమవారం రమేష్ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితులు చేసిన సహాయానికి రమేష్ తల్లిదండ్రులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# కవ్వంపల్లి కి ఘన స్వాగతం పలికిన దళిత సంఘాల నాయకులు



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం ఆగష్టు 05 :ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును స్వాగత్తిస్తూ, తీర్పు వెలువడిన తర్వాత మొదటిసారిగా మానకొండూర్ నియోజకవర్గానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ కు బెజ్జంకి ఎక్స్ రోడ్ వద్ద మాదిగ సామజిక వర్గ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు రాగానే వర్గీకరణ అమలు చేస్తామని, ఉద్యోగాల భర్తీలో సైతం వర్గీకరణ అంశాన్ని పరిగణలోకి తీసుకుంటామని, అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినందుకు కరీంనగర్ జిల్లా మాదిగ జాతి పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదములు తెలియజేస్తూ, మాదిగ జాతి ఆయనకు రుణపడి ఉంటుందన్నారు. ఈనెల 16న లేదా 17న హైదరాబాద్ లో నిర్వహించే మాదిగ సమ్మేళనం కార్యక్రమానికి జిల్లా నుండి, నియోజకవర్గం నుండి మాదిగ సోదరులు వేలాదిగా తరలిరావాలని ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఆహ్వానిస్తామన్నారు. 50 ఏండ్ల పోరాటానికి తెరదించుతూ సుప్రీం కోర్టు మాదిగ వర్గీకరణపై తీర్పు ఇవ్వడం చాలా సంతోషకరమని, వర్గీకరణ అంశాన్ని చట్టం చేయాలని అన్నారు. ఇప్పటికే మాదిగ సామాజిక వర్గం చదువుకు, ఉద్యోగ, ఉపాధి విషయంలో వెనుకబడిపోయిందని, రాజకీయంగా కూడా మాదిగ సామాజికవర్గం చాలా నష్టపోయిందని, ఇప్పుడు సుప్రీం కోర్టు తీర్పు వల్ల మాకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరు మండల కేంద్రంలో పోలీసుల కాటన్ సెర్చ్





ప్రజల రక్షణ మరియు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావం కలిగించడం గురించి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలి లోలీస్ కమిషనర్ ఆదేశానుసారం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నంగునూరు మండల కేంద్రంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంతో అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలులి సిద్దిపేట ఏసీపీ మధు ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహణతెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా నంగునూరు మండల కేంద్రంలో ప్రజలకు రక్షణ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసీపీ మధు మట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరియు సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈనెల జూలై 1 నుండి భారతదేశ వ్యాప్తంగా నూతన చట్టాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠిన శిక్షలు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా మహిళల రక్షణకు చట్టాలు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీ టీఎస్ 0కాప్ అధునాతన యాప్ ద్వారా ఫేషియల్ రికగ్నషన్ సిస్టం ద్వారా అనుమానితుల ఫోటో తీసి చెక్ చేయడం ద్వారా ఎవరైనా పాత నేరస్తులు నేరం చేసి ఉంటే వెంటనే వారి ఫోటో వారి బయోడేటా వారు చేసిన నేరం వివరాలు క్షణంలోనే తెలిసిపోతాయి పాత నేరస్తుల ఫోటోలు తీసి మరియు ఫింగర్ ప్రింట్ ద్వారా చెక్ చేయడం జరిగిందని తెలిపినారు నేనుసైతం అనే కార్యక్రమం ద్వారా గ్రామాలలోని ప్రజలు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు వ్యాపారస్తులు గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ యూనియన్ నాయకులు, ఉద్యోగులు, సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని పోలీస్ శాఖకు సహకరించాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన అమాయకులైన ప్రజలను కేసుల నుండి రక్షించవచ్చు, మరియు గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చునని తెలిపారు. తనిఖీలు భాగంగా 44 మోటార్ సైకిల్ ను ఒక ట్రాక్టర్ సీజ్ చేయడం జరిగిందనీ వాటికి సంబంధించిన పేపర్లు చూపించి తీసుకొని వెళ్లవచ్చని తెలిపారు. రెండు బెల్ట్ షాప్ లపై రైడ్ చేసి లిక్కర్ మరియు బీర్ 25 లీటర్ల విలువ గలవి సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందనీప్రభుత్వం నిషేధించిన 1,000/- రూపాయల గుట్కాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది.ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేక కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని తెలిపారు. ఈ రోజు స్వాధీనం చేసుకున్న వాహనాలను యజమానులు వాటికి సంబంధించిన పత్రాలు చూపించిన తర్వాత తిరిగి వారి వాహనాలను వారికే అప్పగించడం జరుగుతుందని. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతున్న మరియు గ్రామంలో చుట్టుపక్కల గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గంజాయి గుట్కాలు అమ్ముతున్నా కలిగి ఉన్న వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలపాలని లేద డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అని యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచిగా చదువుకొని వారి తల్లిదండ్రులకు మరియు వారి ప్రాంతానికి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ప్రజలను రక్షించడానికే తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు. ఎలాంటి పరిచయ లేని వారికి ఇల్లు కిరాయి ఇవ్వవద్దని తెలిపినారు. సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎంతోమంది తమ విలువైన డబ్బులు పోగొట్టుకోవడం జరుగుతుందనీ. సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే బ్యాంకు సంబంధించిన వివరాలు, ఓటిపి తదితర నెంబర్లు ఎవరికీ తెలియపరచ కూడదనీ వాట్సఅప్ లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు సైబర్ నేరం జరిగిన వెంటనే . పోర్టల్ www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం అని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్లు 1930 డయల్ 100, కాల్ చేయండి తదితర అంశాల గురించి గ్రామస్తులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, దుబ్బాక సీఐ శ్రీనివాస్, రాజగోపాలపేట ఎస్ఐ అసిఫ్, రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, త్రీ టౌన్ ఎస్ఐ చంద్రం, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన జై శ్రీరామ్ నగర్ ఉత్సవాల్లో పాల్గొన్న మేయర్ శాంతి కోటేశ



కాప్రా /జవహర్ నగర్, ఆగస్టు 5 (తెలంగాణ కెరటం)జవహర్ నగర్: జై శ్రీరామ్ నగర్ కాలనీలోని కనకదుర్గ, రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ దేవాలయాల్లో బోనాల ఉత్సవాలను కాలనీ ప్రెసిడెంట్ దేవాలయ నిర్మాణ దాత ఒంటెద్దు వెంకటేష్ వంశరాజ్ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ ముఖ్య అథితులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడు ఒంటెద్దు లింగస్వామి, ఒగ్గు బృందం బోడుప్పల్ శ్రీను యాదవ్, గిరి, లడ్డు ల పర్యవేక్షణలో కాలని మహిలలు పెద్దయెత్తున బోనమెత్తుకుని కదిలి రాగా కన్నులపండుగగా ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ దాత వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ కాలనీలో 2004 నుండి అమ్మవారికి బోనాల ఉత్సవాలను ఎంతో భక్తశ్రద్ధలతో నిర్వహిస్తున్నామన్నారు. 2012 లో ఆలయాన్ని నిమించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కుతాడి సాయికుమార్, ప్రేమల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానందం, బల్లి శ్రీనివాస్, నీలం వెంకన్న, తుపాకి యాదగిరి, కనకయ్య, ఆకుల ప్రభాకర్, కాలనీ మాజీ అధ్యక్షులు ఉప్పుతల వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారులు మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, యాకచారి, కాలనీవాసులు ఏ వెంకటేష్, యు వెంకటేష్ చారి, రామచంద్ర చారి, ఆడమ్ మల్లేష్ రాజ్, రోహిత్ శెట్టి, అంకారావు, రామచంద్ర చారి, సర్వే చారి, మల్లికార్జున్, సోను బాయ్, గంగారాజు తోపాటు పెద్దయెత్తున ప్రజలు పాల్గొన్నారు.

# తాడ్కాల్ నేడు మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం

తెలంగాణ కెరటం:కంగ్టి తాడ్కాల్ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 5సంగారెడ్డి జిల్లా కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం తాడ్కాల్ రైతువేదిక నందు ఉదయము 10:00 గంటల నుండి 12:00 గంటల వరకు ఉండును.. శాస్త్ర వేత్తలు నేరుగా రైతుల సందేహాలకు సమాధానాలు ఇస్తారు. అలాగే వివిధ ప్రాంతాల నుండి ప్రతి వారం ఒక అభ్యుదయ రైతు తమ వ్యవసాయ అనుభవాలను రైతు సోదరులతో పంచుకొనే అవకాశంఉంటుంది. అవకాశాన్ని రైతన్నలువినియోగించుకోవాల్సిందిగా కోరుతున్నాం.వ్యవసాయ విస్తీర్ణాధికారిసంతోష్ తాడ్కాల్ క్లస్టర్



# కంగ్టి :డబ్బులు తీసుకుంటే సహించేది లేద :ఎమ్మెల్యే సంజీవరెడ్డి



తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 5 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కంగ్టి మండల లో ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వద్ద అధికారులు ఇబ్బంది డబ్బులు తీసుకుంటే సహించేది లేదని వారిపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే సంజీవరెడ్డి హెచ్చరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. భూ సమస్యలు త్వరలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎందుకున్నామని తాసిల్దార్ విష్ణు సాగర్ ను ప్రశ్నించారు అలాగే క్యాస్ట్ ఇన్కమ్ లోకల్ కు ఎవరన్నా డబ్బులు తీసుకుంటే ఎమ్మార్వో డిప్టీ ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## -ఎంపీడీఓ కె. ప్రవీణ్



తెలంగాణ కెరటం, బెజ్జంకి మండలం, ఆగస్ట్,05 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బెజ్జంకి ఎంపీడీఓ కె. ప్రవీణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమమని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండల ప్రత్యేక అధికారి కె. వరదారెడ్డి మాట్లాడుతూ మన ఇంటిని మనమే శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, ఇంటి పరిసరాలలో అపరిశుభ్రమైన వస్తువులలో నిలువ ఉన్న నీరు తొలగించి, ఇంటి పరిసరాలలో చెత్తాచెదారం లేకుండా తొలగించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని దోమల బెడద లేకుండా చేయాలని, దోమల ద్వారా డెంగ్యు, మలేరియా వంటి విషపూరితమైన జ్వరాలు రాకుండా ఉండాలంటే మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కె. వరదారెడ్డి, ఎంపీడీఓ కె. ప్రవీణ్, సూపరింటెండెంట్ అంజయ్య, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారోజు శంకరాచారి, గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రణీత్ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ అడ్లూరి ని మర్యాద పూర్వకంగా కలిసినా జిల్లా కాంగ్రెస్ పార్టి ఉపాధ్యక్షుడు జితెందర్



తెలంగాణ కెరటం ఆగష్టు 05 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట్ గ్రామా మాజీసర్పంచ్ జిల్లా కాంగ్రెష్ పార్టి ఉపాధ్యక్షులు గుండాటి జితెందర్ రెడ్డి సోమవారం ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బోర్లకుంట రాజయ్య, బీసీ మండల అధ్యక్షుడు కొమురయ్య యాదవ్ ,మాజీ ఎంపిటీసి తిరుపతి, శ్రీనివాస్, సతీష్, రమేష్, లక్ష్మణ్, వినోద్ లు పాల్గోనడం జరిగింది

# నూతన ఎస్సై దామోదర్ ను కలిసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 05,సిద్దిపేట జిల్లా మర్కుక్ కొండల పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా పదవి చేపట్టిన దామోదర్ ను సోమవారం రోజు మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, వరకు గ్రామ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ లు మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సత్కరించారు. అనంతరం మండల ఎస్సై దామోదర్ మాట్లాడుతూ మండలంలో అందరూ అప్రమంతంగా ఉండాలని,మండల ప్రజలందరూ తమకు సహకరించాలని, ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ అవగాహన కలిగి,చట్టానికి అందరూ కట్టుబడి ఉండాలని,ఈ సందర్భంగా వారు తెలియజేశారు.వారితోపాటు మహేష్, సంతోష్ రెడ్డి,అజయ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత మనందరి బాధ్యత

-మర్కుక్ మండల మండల ఎమ్మార్వో అరిఫా

-పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగస్టు 05:సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం పచ్చదనం అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు గ్రామ ప్రత్యేక అధికారి, మండల ఎమ్మార్వో అరిఫా,పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి అరిఫా,మండల ఎమ్మార్వో మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత మనందరి బాధ్యతని,దీనివలన ప్రజలకు కలిగే లాభాలు ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని,మొక్కలు నాటే కార్యక్రమమాలు చేపట్టాలని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం గ్రామ ప్రజలందరి బాధ్యత అని మరొకసారి గుర్తు చేశారు. అలాగే ఫ్రైడే రోజు డ్రైడే నిర్వహించి నిలువ ఉన్న నీటిని పారబోయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి,ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడీలు రాని, స్వప్న,ఆశ వర్కర్లు లత,ఫీల్డ్ అసిస్టెంట్ లలిత,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అఖిల,సీఏ కవిత,యువ నాయకులు రాజు,అనిల్,అరవింద్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ నీరేష్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 05:చేర్యాల పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చి భాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ నీరేష్ ను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఎస్ఐ ని కలిసిన వారిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు,కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, మాజీ సర్పంచ్ అవుశర్ల యాదయ్య, మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ, తడ్కా లింగం, బండి శ్రీనివాస్ ఉన్నారు.

## రామేశ్వరం పల్లి టు బి హెచ్ కే కాలనీవాసులు మున్సిపల్ చైర్మన్ కి వినతిపత్రం అందజేత





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 5:కామారెడ్డి జిల్లా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం హిందూ ప్రియని మరియు రెండో వార్డ్ కౌన్సిలర్ రవి ని మర్యాదపూర్వకంగా కలిసి మా యొక్క సమస్యలను వినతిపత్రం అందజేయడం జరిగింది. ఆధారం ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ కూడా వారికి కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మా యొక్క సమస్యలపై చర్చించడం జరిగింది. ఆ యొక్క విషయంలో షబ్బీర్ అలీ మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడడం జరిగింది.నేటి రోజున మన డబుల్ బెడ్రూమ్ కమిటీ సభ్యులు మన సమస్యల గురించి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియని కలిసి మెమో రండం ఇవ్వడం జరిగింది అలాగె 2వ వార్డు మెంబర్ రవికి కూడ లెట్టర్ ఇవ్వడం జరిగింది. అలాగే ముఖ్యంగా పెద్దలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ని కూడ కలిసి మన బెడ్రూమ్ లో ఉన్న సమస్యలను వివరించడం జరిగింది. సార్ వెంటనే మున్సిపల్ కమిషనర్ తో ఫోన్ లో మాట్లాడడం జరిగింది. సార్ వెంటనే మన బెడ్రూమ్ లో ఉన్న సమస్యలు తీరుతాయి. అని హామీ ఇచ్చారు. దీనికి మన అధ్యక్షులు మాజిద్ మరియు మన కార్యవర్గం కమిటీ సభ్యులు ఇందులో భాగంగా కలిసి తమవంతు కృషి చేసినందుకు డబుల్ బెడ్రూమ్ రామేశ్వర్ పల్లి సభ్యులు తరపున ధన్యవాదములు తెలుపుకుంటున్నాను. అధ్యక్షులు మాజిద్ కార్య వర్గ సభ్యులు ఇలాగే ఇంక మంచి కార్యక్రమాలు చేసుకుంటూ పోవాలని అందుకు అందరి సహకారం వుండాలి. అని కోరుకుంటూ మీ శ్రేయభిలాషి ప్రెసిడెంట్ మాజిద్ యాండ్ కమిటీ సభ్యులు ధన్యవాదాలు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందించాలి.

-అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు.

-పెంట్లవెల్లి లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి: మంత్రి జూపల్లి కృష్ణారావు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 5):కేజీబీవీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. నాగర్ కర్నూలు జిల్లా పెంట్లవెల్లి కేజీబీవీలో కలుషిత ఆహారం తిని విద్యార్థినిలకు అస్వస్థ ఘటనను మంత్రి జూపల్లి సీరియస్ గా తీసుకున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సోమవారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఓ ఫంక్షన్ హాల్లో కేజీబీవీ పాఠశాలల విద్యార్థినులు, బోధన, బోధనేతర సిబ్బందికి అవగాహన సదస్సులో మంత్రి జూపల్లి పాల్గొని దిశానిర్ధేశం చేశారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, లేకపోతే సంబంధిత అధికారులు, బియ్యం, పప్పులు, ఇతర వంట సామాగ్రిని,కూరగాయాలు సరఫరా చేసే అధికారులు, ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యార్థినులకు కేవలం తరగతి పాఠాలే కాక వ్యక్తిత్వ వికాసం నేర్పించడం, ఆటలు, ఆర్ట్స్, క్రాఫ్ట్స్‌లో ప్రోత్సహించాలని. వారిపై ఎలాంటి ఒత్తిడి ప్రభావం లేకుండా తీర్చిదిద్దాలని, ప్రతి విద్యార్థినిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇంట్లో పిల్లలను ఎలాగైతే శ్రద్ధగా చూసుకుంటామో ఇక్కడ ఉన్న పిల్లలను కూడా మీ పిల్లలుగా భావించి అంతే జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం శుచి అయిన పౌష్ఠిక ఆహారం అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల కాలం పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం విద్యార్థినిలకు నాణ్యమైన విద్య, వసతి, పౌష్ఠిక ఆహారం అందిస్తోందని, విద్యార్థినిల విద్యా ఆరోగ్యం పట్ల రాజీపడే ప్రసక్తే లేదని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి వినియోగించే నిధులను పాఠశాలలు, హస్టల్స్ లో మెరుగైన సౌకర్యాల కోసం కేటాయిస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. కలుషిత నీరు, పురుగుల బియ్యం, కుల్లిపోయిన కూరగాయాలు సప్లై చేసే ఏజెన్సీలపై ఎందుకు చర్యలు తీసుకోరు అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటిని శుద్ధి చేయాలని, టెస్టింగ్ మిషన్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన చోట త్వరలోనే ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. వసతి గృహంలో సౌకర్యాలపై మంత్రి జూపల్లి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సురక్షిత మంచి నీళ్ళు వస్తున్నాయా? లైబ్రరీలో పుస్తకాలు అందుబాటులో ఉంటున్నాయా అని ఆరా తీశారు. విద్యార్థులు లక్ష్యానుగుణంగా విద్యను అభ్యసించాలని, ఆలోచన తీరు కూడా గొప్పగా ఉండాలని.. అప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం లభిస్తుందని మార్గనిర్దేశం చేశారు. చదువుకు వయసుతో సంబంధం లేదని, అది నిరంతర ప్రక్రియ అని, సమాజంలో పది మందికి ఉపయోగపడే విధంగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని హితబోధ చేశారు. కేజీబీవీల్లో ఏమైనా సమస్య ఉంటే నేరుగా తనకు గాని, కలెక్టర్ కు కానీ ఫోన్ చేయాలని చెప్పి తన నంబర్ ను విద్యార్థులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బదావత్ సంతోష్ , విద్యా శాఖ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 03:మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్,బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి మాతృమూర్తి మంగోలు పుష్ప (53) ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన విషయం విధితమే. ఈ సందర్భంగా సోమవారం పుష్ప దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పుష్ప చిత్ర పటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆమె మృతిపట్ల దిగ్భంది వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి భరోసా కల్పించారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు.

## కామ్రేడ్ చింతల కృష్ణయ్య మృతి తీరని లోటు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 5):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోగల నడింపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ చింతల కృష్ణయ్య మృతి చెందిన విషయాన్ని సిపిఎం నాయకులు తెలుసుకొని ఆ గ్రామానికి వెళ్లి చింతల కృష్ణయ్య మృతదేహంపై పార్టీ జెండా కప్పి, పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చింతల కృష్ణయ్య మృతి పార్టీకి తీరనిలోటని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు చింత ఆంజనేయులు, నరసింహ, నాగరాజు, సిఐటియు జిల్లా నాయకులు మల్లేష్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, తదితరులు ఉన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

-కొమురవెల్లి ఎస్ ఐ రాజు గౌడ్



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 05:చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని కొమురవెల్లి ఎస్ ఐ రాజు గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని అయినాపూర్ గ్రామపంచాయతీ వద్ద సైబర్ క్రైమ్, డ్రగ్స్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, మహిళల పట్ల దురుసు ప్రవర్తన,మద్యం తాగి వాహనాలు నడపటం, హెల్మెట్ వాడకం లాంటి విషయాలపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిట్లం ఆర్య సమాజం ఆధ్వర్యంలో ఇంటింటా యజ్ఞ కార్యక్రమం



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 5:కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ఆర్య సమాజం అధ్వర్యంలో శ్రావణమాసం పురస్కరించుకొని నెలరోజులపాటు ఇంటింటా యజ్ఞ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్య సమాజం పడిగెల విజయ్ కుమార్ తెలిపారు.. సోమవారం నాడు పిట్లం మాజీ వైస్ ఎంపీపీ నరస గౌడ్ దంపతుల స్వగృహంలో యజ్ఞం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సనాపూల దత్తు, చిట్యాల శ్రీనివాస్, మెడికల్ శ్రీనివాస్, సన పూల మధు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల మున్సిపల్ కమిషనర్ గా నాగేందర్ బాధ్యతలు స్వీకరణ

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 05:చేర్యాల నూతన మున్సిపల్



కమిషనర్ గా ఎస్. నాగేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ స్వరూప రాణి, వైస్ చైర్మెన్ రాజీవ్ కుమార్ రెడ్డి తో పాటు కౌన్సిలర్లు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగేందర్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సిబ్బంది సహకరించాలని కోరారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అందరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలి

-మున్సిపల్ చైర్ పర్సన్ స్వరూపారాణి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 05:పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపారాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి అన్నారు. స్వచ్ఛధనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే స్వచ్ఛ మున్సిపాలిటీగా చేర్యాల నిలుస్తుందని అన్నారు. తడి పొడి చెత్తను వేరుచేయాలని, ప్లాస్టికును నిర్మూలించాలని అన్నారు. అనంతరం స్థానిక బాలికల హైస్కూల్ లో వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పశ్చిమడ్ల సతీష్, యాట కనకవ్వ యాదగిరి, ఆడెపు నరేందర్, చెవిటి లింగం, తుమ్మలపల్లి లీల, మేనేజర్ ప్రభాకర్, కృష్ణ,ఆర్పీలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్, మొక్కల పెంపకం అవగాహనా కార్యక్రమం




తెలంగాణ కెరటం, ఆగస్టు 05, మందమర్రి మందమర్రి పట్టణంలోని అందుగులపేట గ్రామం లో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమములో భాగంగా ముఖ్యఅతిథిగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని, మండల ప్రత్యేక అధికారి వనిత, మందమర్రి ఎంపీడీవో రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్ అందుగులపేట గ్రామ పంచాయతీలో గ్రామ సభ నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేపట్టి, మొక్కలు నాటడం జరిగింది. ప్లాస్టిక్ నివారణ గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులతో వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాలల్లో పారిశుధ్యం, ప్లాస్టిక్ నివారణ, మొక్కల పెంపకం గురించి వ్యాస రచన పోటీలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ప్రభుత్వం వైద్యులు రమేష్, గ్రామ కార్యదర్శి వీరేందర్,హెచ్ ఈ వో ,పీహెచ్ సి వెంకటేశర్లు, సమైక్య సంఘ సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, కరోబారి మధుకర్, గ్రామ నాయకులు..రెగుంట రాజయ్య, మురికి శంకర్ ,వేముల భాస్కర్, గ్రామస్తులు. పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెంట్లవెల్లి కేజీబీవీ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

-ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారుల పర్యవేక్షణ పెంచాలి.

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 5):నాగర్ కర్నూలు జిల్లా పెంట్లవెల్లి కేజీబీవీ విద్యార్థులు కలుషిత ఆహారం తీసుకుని అస్వస్థకు గురైన సంఘటనపై ఆరా తీయడానికి పెంట్లవెల్లి కేజీబీవీని కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం పర్యవేక్షించారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యా ర్థులు అనారోగ్యానికి గురి కావడానికి గల కారణాలు తెలు సుకుని రిపోర్టు చేయాలని డీఎంహెచ్ఓను ఆదేశాలు జారీ చేశారు. ఘటనకు పూర్తిస్థాయి బాధ్యులైన కేజీబీవీ ప్రత్యేక అధికారిపై చర్యలు తీసుకోవాలని, కేజీబీవీలో పని చేస్తున్న వంట సిబ్బందిని సైతం మార్చాలని ఆదేశించారు. వంటగదిని పరిశీలించి కలెక్టర్ వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో విద్యార్థుల తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కేజీబీవీలో వినియోగించిన బియ్యం, కూరగాయలను మారుస్తూ కొత్తవి ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తల్లిదండ్రులకు తెలిపారు. విద్యార్థులకు అందుతున్న మిషన్ భగీరథ స్వచ్ఛమైన త్రాగునీరు సదుపాయంతో పాటు ప్రత్యేకంగా ఆర్ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఘటనకు బాధ్యులైన సిబ్బంది ప్రత్యేక అధికారిపై చర్యలు చేపట్టాలని డీఈఓ ను ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో ఎక్కడ పునరావృతం కాకుండా అధికారులు పర్యవేక్షణ పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీకి సరుకులు అందించే సరుకుల నాణ్యత లేకుంటే అట్టి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ కేజీబీవీ లోని ప్రతి రూమును కలియ తిరుగుతూ వంట సామాగ్రి నిత్యవసర సరుకులను పరిశీలించి పరిశీలించారు. 9వ, 10వ తరగతుల విద్యార్థుల తరగతి గదుల్లో విద్యార్థులతో ముచ్చటించి బోధన, వసతులపై ఆరా తీశారు. విద్యార్థులు పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ అందుకుసానుకూలంగా స్పందించి అక్కడే ఉన్న అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఏదైనా సమస్యలు ఉంటే తన నెంబర్కు మెసేజ్ రూపంలో అందజేయాలని విద్యార్థులకు కలెక్టర్ తన నెంబర్ను అందజేశారు. అంతకుముందు కలెక్టర్ కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో అడిగి తెలుసుకుని విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి భరోసా కల్పించారు. పరిస్థితిని పరిశీలించుటకై వారం రోజుల్లో తిరిగి సందర్శించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట డిఇఓ గోవిందరాజులు, డీఎంహెచ్ఓ రాజ్యలక్ష్మి, ఆర్డిఓ నాగరాజు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు

## వైభవంగా శివముష్టి వ్రత ఉద్యాపనలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,05: శ్రావణ మాస మొదటి సోమవారం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని జవహర్ రోడ్ ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం అర్చకులు పాలెపు రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో సామూహిక శివముష్టి వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనం చేసి, శివునికి రుద్రాభిషేకం నిర్వహించి అన్నపూజ జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అల్లాడి ప్రవీణ్, చిద్రాల వినోద్, తాటికొండ ఆంజనేయులు, కముటాల భాస్కర్, బట్టు హరికృష్ణ, జిల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇల్లు, గ్రామం,పట్టణం స్వచ్ఛంగా పచ్చగా ఉండాలి.

**-పారిశుధ్యనిర్వహణ,పచ్చదనం పెంపు లక్ష్యాలుగా స్వచ్ఛదనం-పచ్చదనం.**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 5:స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్నిహా పక్కా కార్యాచరణతో నిర్వహించాలిటేక్మాల్ మండల, గ్రామం, బొడ్మట్ పల్లి లలోని ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తల్లిపాల వారోత్సవ కార్యక్రమం, మధ్యాహ్న భోజనం లను పరిశీలన.స్వచ్ఛతనం -పచ్చదనం కార్యక్రమం పై విద్యార్థులతో ర్యాలీ.బొడ్మెట్పల్లి ప్రాథమిక పాఠశాలలో మొక్క నాటి నీరు పోసిన కలెక్టర్. ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం స్వచ్ఛంగా పచ్చగా ఉండాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం. స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు టేక్మాల్, బొడ్మెట్పల్లి గ్రామాల్లో కార్యక్రమాన్ని చేపట్టగా, కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరయ్యారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం దాకా చేపట్టిన ర్యాలీ లో పాల్గొన్న కలెక్టర్, డీపీఓ యాదయ్య,మహిళా సంఘాల బాధ్యులు, విద్యార్థులు పాల్గొని, నినాదాలు చేశారు.స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం క్రింద ఆగస్టు 5 నుంచి 9 వరకు చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య వివరించారు.ఈ సందర్భంగాహాజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ పచ్ఛధనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు వారంలో రెండు రోజులు డ్రై డే గా పాటించాలని,ఇంట్లోని పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్హా వస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వచ్ఛదనం - పచ్చదనం. కార్యక్రమం ద్వారా మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుతామో అదే విధంగా మన గ్రామాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. డెంగ్యూ వ్యాధి నియంత్రణలో జిల్లా పనితీరు మెరుగ్గా ఉందని, భవిష్యత్తు లోనూ ఇదే స్ఫూర్తి కొనసాగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.హాహా అవెన్యూ ప్లాంటేషన్ కిందహా ఎత్తైన మొక్కలు మన నర్సరీల వద్ద అందుబాటులో ఉన్నాయనితెలిపారు .విద్యుత్ లైన్లు, త్రాగునీటి సరఫరా పైప్ లైన్లకు దూరంగా అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు.స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో మంచి ఫలితాలు సాధించాలని, నర్సరీ లో మంచి మొక్కలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన మేర గ్రామంలో పచ్చదనం పెంచేందుకు ప్రణాళిక రూపొందించాలని అన్నారు.నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను ప్రతి రోజు పక్కాగా నిర్వహించి రాష్ట్రంలోనే మన జిల్లా ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని,ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, చిన్నతనం నుంచే పారిశుధ్య నిర్వహణ పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలనిహాఉ పాధ్యాయులకు సూచించారు.హా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా ఆరోగ్య తెలంగాణ సాధ్యమవుతుందని ఆ దిశగా మనమంతా కృషి చేయాలని అన్నారు.బొడ్మెట్పల్లి లో జీరో విద్యుత్ బిల్లు,



గ్యాస్ సబ్సిడీదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోగన్ పల్లి గ్రామంలో స్వచ్ఛదనం - పచ్చదనం ప్రారంభం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,05 : జోగన్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక అధికారి ఆర్.నాగమణి ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులందరినీ సమావేశపరిచి గ్రామంలో సానిటేషన్ గురించి వివరించారు. ముఖ్యంగా మురుగు నీరు నిల్వ లేకుండా మురికి కాలువలు శుభ్రపరచి, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, చెత్తను రోడ్ల మీద వేయకుండా చెత్త సేకరణ చేయడం, రోడ్లలో ఆగిన నీటి నిల్వలను గుర్తించి ఆయిల్ బాల్స్ వేయడం, చిన్న చిన్న గుంతలు ఉంటే మరమ్మతులు చేయడం, శిథిలమైన ఇండ్లను గుర్తించడం, ప్రభుత్వ సంస్థలైన జిపి, అంగన్వాడి పాఠశాలలు హెల్త్ సబ్ సెంటర్లు, బస్టాండ్లను శుభ్రపరచడం, ప్లాస్టిక్ ను సాధ్యమైనంత తక్కువగా వాడటం మొదలైన వాటి గురించి వివరించారు. గ్రామపంచాయతీలో శ్రమదానం చేసి, ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో వంటకు స్వచ్ఛమైన నల్ల నీటిని ఉపయోగించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల పక్కన పిచ్చి మొక్కలను తొలగించి, ప్రభుత్వ పాఠశాలలోని గుంతలను గుర్తించారు. తదుపరి కార్యక్రమాలు ట్యాంకులను శుభ్రపరచడం, ప్రభుత్వ సూచనలను పంచాయతీ కార్యదర్శి హకీమ్ వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహిపాల్ రెడ్డి, సహదేవ్, హరీష్, రవి, బద్దం తిరుపతిరెడ్డి, సామా నాగేశ్వర్ ఎంఎల్ హెచ్ పి ప్రతిష్ట, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశా వర్కార్ శ్వేత, అంగన్వాడీలు లక్ష్మీ, వనజ, కృష్ణవేణి, ఐకెపి సీసీ లావణ్య, వివోఏలు సృజన, స్వప్న, ఐకెపి లీడర్లు హేమలత, శిరీష, ఐకెపి సభ్యులు, గ్రామ%జ%పంచాయతీ సిబ్బంది కారోబార్ అంజయ్య, పీట్టర్ శ్రీధర్, డ్రైవర్ గణేష్, స్వీపర్ గంగాధర్, కిష్టయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- 13,వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,05 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుట్ల మున్సిపల్ 13,వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమమని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మన ఇంటిని మనమే శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటి పరిసరాలలో అశుభ్రమైన వస్తువులలో నిలువ ఉన్న నీరు తొలగించి, ఇంటి పరిసరాలలో చెత్తాచెదారం లేకుండా తొలగించాలని తెలిపారు ప్రతి ఒక్కరూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని దోమల బెడద లేకుండా చేయాలని, దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి విషపూరితమైన జ్వరాలు రాకుండా ఉండాలంటే మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో 13,వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్, వార్డు ఇంచార్జ్ జగ్గల రమేష్, ఆర్పి వనిత, అంగన్వాడీ టీచర్ హిమగిరి, ఆశా వర్కర్ అన్నపూర్ణ, నాయకులు మ్యాకల నర్సయ్య, అశోక్, వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ప్రారంభం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,05 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య, వైస్ చైర్ పర్సన్ గడ్డమీది పవన్, కమిషనర్ బట్టు తిరుపతిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం అన్ని వార్డులలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తమ తమ వార్డులలో ప్రారంభించారు. అనంతరం ప్లాస్టిక్ నిషేధం, తడి, పొడి చెత్తను ఇంటి వద్దనే వేరుచేయడం (సోర్స్ లెవెల్ సెగ్రిగేషన్), డెంగ్యూ, మలేరియా, దోమల నివారణ, కుక్కల బెడదపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, సిజినల్ వ్యాధుల పట్ల, ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే నష్టాలపై స్కూల్ పిల్లలతో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అన్ని ప్రభుత్వ సంస్థలు, హాస్పటల్, స్కూల్స్, హాస్టల్స్, బస్టాండ్, అంగన్వాడీ కేంద్రాల ఆవరణలో పరిసరాలు శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పిలు, మహిళా సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ధనం పచ్చ ధనం కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 5 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ధనం - పచ్చ ధనం కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ముందుగా పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీ లో పాల్గొని అనంతరం అధికారులతో మరియు నాయకులతో కలిసి మొక్కలను నాటడం జరిగింది కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు ఆర్ డి ఓ అశోక్ చక్రవర్తి,డి యెస్ పి వెంకట్ రెడ్డి ,ఆసుపత్రి సూపర్ డేండెంట్,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్,మున్సిపల్ చైర్మన్ ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,పార్టీ మండల అధ్యక్షుడు తహెర్,కౌన్సిలర్లు మరియు తదితరులు పాల్గొన్నారు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి.

**-ఆరోగ్యాన్ని కాపాడుకోండి.**

**-మొక్కలు పెంచండి పర్యావరణాన్ని పరిరక్షించండి.**

**-స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.**

**-అదనపు కలెక్టర్ కె సీతారామారావు.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 5):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటీల్లో పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ కె. సీతారామారావు అన్నారు. ఆగష్టు 5 నుండి 9 వ తేది వరకు 5 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు విద్యార్థులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల బారిన పడకుండా కాపాడుకొవచ్చు అని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ మండలంలోని గుడిపల్లి నాగర్ కర్నూల్ పట్టణంతోపాటు బిజినపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు పాల్గొన్నారు. బిజినపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో స్వచ్ఛదనంతో పాటు విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంచాలనే ఉద్దేశ్యంతో 5 రోజుల పాటు ఈ కార్యక్రమం చేపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లాలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని షెడ్యూల్ వారీగా రోజుకో కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టి 5 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళికరూపొందించిందన్నారుగ్రామాల్లో, మున్సిపాలిటీల్లో ప్రతి రోజూ చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతుందన్నారు.

ప్రజలు సైతం తమ ఇళ్ళలో, పరిసరాల్లో పరిశుభ్రం చేసుకొని స్థలం ఉన్న ప్రతిచోటా మొక్కలు నాటాలని తద్వారా జిల్లాలో అటవీ శాతాన్ని పెంచాలని కోరారు.అంగన్వాడి కేంద్రంలో గుడ్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అమలుతీరును ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి నేరుగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి చెప్పుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు జిల్లా ప్రజలకు సూచించారు.

**-226 ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ.**

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 5: సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలి కానీ ఇతరుల మీద ఆధారపడరాదని సూచించారు.వివిధ ప్రజలు పెట్టుకున్న అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు-30, ధరణి భూ సమస్యలు-50,, పింఛన్లు కొరకు-45, రుణమాఫీ-40, ఉపాధి కోసం 05ఇతర సమస్యలు-56 ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తుల సమర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు ఉత్తమ సేవలందించాలి.

**-మెదక్ కలెక్టరేట్లో నూతన ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**





తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 5:మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నూతన ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో నూతనంగా 19వ ఎస్బిఐ నూతన బ్రాంచ్ ను కలెక్టరేట్లోప్రారంభించామని, ఖాతాదారులకు, కలెక్టరేట్ కార్యాలయ పనులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.జిల్లాలో ఇతర బ్యాంకుల వలె కలెక్టర్ కార్యాలయ ఎస్బిఐ బ్యాంకులో కూడా అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని సాధారణ బ్యాంక్ రుణాలు, బంగారం పై రుణాలు,వ్యక్తిగత రుణాలు లాంటి అన్ని సౌకర్యాలు ఈ బ్రాంచ్ లో కలిగి ఉంటాయని అన్నారు. ఖాతాదారులు, కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది నూతన ఎస్బిఐ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని తెలిపారు.త్వరలో ఏటీఎం సేవలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్ అరుణ జ్యోతి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహమూర్తి, బ్యాంక్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాములపర్తి లో స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమం

**-పచ్చదనం పరిశుభ్రత మనందరి బాధ్యత**

**-సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి**



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 05,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామాలు,పట్టణాలలో పచ్చదనం పరిశుభ్రత పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మొదటి రోజు మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని,విద్యార్థులతో కలిసి పచ్చదనం పరిశుభ్రత పై నినాదాలు చేస్తూ గ్రామం మొత్తం తిరిగి పల్లె ప్రకృతి వనంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర మను చౌదరి మాట్లాడుతూ పచ్చదనం-పరిశుభ్రత ప్రజలఅందరి బాధ్యతని,స్వచ్ఛదనం-పచ్చదనం అనే కార్యక్రమం ద్వారా పరిశుభ్రత మరియు పచ్చదనం వలన కలిగే లాభాలను ప్రజలకు తెలియచెప్పి,ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు, పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు మరియు మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిదని చెత్తను ఏరివేయడానికి గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్స్ తో పాటు ట్రాక్టర్లు అందుబాటులో ఉన్నాయని,ఇంటింటికి తిరిగి తడి,పొడి చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్లలో వేరుచేసి వర్మి కంపోస్టు తయారుచేసి రైతులకు అందించడం జరుగుతుందని అన్నారు.తద్వారా వ్యాధులు కూడా ప్రభలే అవకాశాన్ని నిరోధించగలుగుతామని అన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు.మిషన్ భగీరథ పైపుల ద్వారా శుద్ధమైన త్రాగునీటినీ సరఫరా చేస్తున్నామని ప్రజలు వాటిని తాగాలని అన్నారు.వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి,క్లోరినేషన్ చేస్తూ అధికారులు నీరు కలుసితం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.త్రాగునీటి కలుషితం వలన డయేరియా లాంటి వ్యాధులు వస్తాయి కాబట్టి ప్రజలు బయటకు వెళ్ళినప్పుడు కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని అన్నారు.

నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పెరిగి డెంగ్యూ,మలేరియా లాంటి వ్యాధులకు కారణం వస్తుంది కాబట్టి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని,ఫ్రైడే నాడు డ్రైడే నిర్వహించి నిలువ నీటిని పారబోయాలని అన్నారు.పల్లె ప్రకృతి వనంలో 5 నిమిషాలు తిరిగితే అడివిలో తిరిగిన ఫీలింగ్ వచ్చిందని చెట్ల వలన ఎంతో చల్లగా ఉందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు.గ్రామం నర్సరీలో కావలసినన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయని స్కూల్స్ ఇతర ప్రభుత్వ సంస్థలు,రోడ్లకు ఇరువైపులా మరియు కమ్యూనిటీ ప్లాంట్లను దాంతోపాటు ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలను నాటాలని అన్నారు.పాఠశాల విద్యార్థులు ఏదేని బర్త్డే లేదా ఇతర అకేషన్లలో ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షిస్తే మీరు స్కూల్ నుండి బయటకు వెళ్ళేటప్పుడు పెరిగి పెద్దగైతాయని అన్నారు.స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమం పైన పాఠశాలలో నిర్వహించే ఉపన్యాసం,వకృత్వం పోటీల్లో అందరూ పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అఫ్జల్,ఏపిఎమ్ బ్రహ్మచారి,పంచాయతీ కార్యదర్శి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీలు ఆశవర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మొదటి సోమవారం రోజున కాశీనాథ్ మందిర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఖేడ్ శాసనసభ్యులు డా.పట్లోల్ల.అనుపమ, సంజీవ రెడ్డి దంపతులు



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 5 :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని కాశీనాథ్ మందిర్ లో శ్రావణ మాసంలో నీ మొదటి సోమవారం రోజున ప్రత్యేక పూజలు మరియు అభిషేకం చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు. డా. పట్లోల్ల.అనుపమ, సంజీవ రెడ్డి దంపతులు, మరియు వారి తో పాటు అశోక్ రెడ్డి పి ఎ సి ఎస్ ఛైర్మెన్ నారాయణఖేడ్ మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే భక్తులు పాల్గొన్నారు




# ఆరోగ్యం

## గుండెపోటు నెల ముందే

# సంకేతాలు ఇస్తుందట !



ఈ రోజుల్లో చెడు జీవనశైలి కారణంగా గుండెపోటు సర్వసాధారణమైపోయింది. ఇది చాలా అకస్మాత్తుగా సంభవిస్తుంది. ఆసుపత్రికి చేరుకోవడం కూడా కష్టంగా మారుతుంది. కొన్నిసార్లు వ్యక్తి మరణించే అవకాశం కూడా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో గుండెపోటు అకస్మాత్తుగా వస్తుందని చాలా మంది అనుకుంటారు కానీ అలా కాదు. మన శరీరం గుండెపోటుకు ఒక నెల ముందు సంకేతాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది. కానీ ప్రజలకు దాని గురించి తెలియదు. ఇటువంటి పరిస్థితిలో ఆ సంకేతాలు ఏమిటో తెలుసుకుందాం. గుండెపోటుకు ఒక నెల ముందే మన శరీరం మనకు సంకేతాలు ఇవ్వడం ప్రారంభిస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. ఈ సంకేతాలను ప్రజలు పట్టించుకోవాలని వైద్యులు సూచించారు. అలసినట్లు అనిపించటం: మీరు తరచుగా అలసిపోతే అది గుండెపోటుకు సంకేతం. నేషనల్ హార్ట్, బ్లడ్ అండ్ లంగ్ ఇన్నిట్యూట్ ప్రకారం.. ఈ లక్షణాలు పురుషుల కంటే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయి. ఆకలి నష్టం: ఆకలి లేకపోవడం కూడా గుండెపోటుకు సంకేతం. ఇందులో ఏమీ తినాలని అనిపించదు. ఒకప్పటిలాగా బయటి తిండి చూసి నోటిలో నీళ్లు వస్తాయి. కానీ ఆకలి లేకపోవడంతో తినడం పెద్దగా కుదరదు. శరీరం వివిధ భాగాలలో నొప్పి: మీరు కూడా నిద్రపోతున్నప్పుడు మీ భుజం లేదా దవడలో నొప్పిని కలిగి ఉంటే గుండెపోటు నేరుగా ఎడమ భుజం, దవడకు సంబంధించినది. కాబట్టి మీకు కూడా మీ గుండెకు సంబంధించిన సమస్య ఉందని అర్థం చేసుకోండి. బలహీనత: గుండెపోటుకు ముందు ఒక వ్యక్తి శరీరంలో బలహీనతను అనుభవించడం ప్రారంభిస్తాడు. ఇది కాకుండా చెమటలు కూడా మొదలవుతాయి. ఎందుకంటే రక్తం సరిగ్గా శరీరానికి చేరదు. మీరు ఈ సంకేతాలను గమనించినట్లయితే వాటిని విస్మరించవద్దు. వెంటనే వైద్యుడిని సంప్రదించండి. కాలేయ సమస్య: గుండెలో సమస్య వస్తే కాలేయంలో కూడా సమస్యలు మొదలవుతాయి. ఆహారం సరిగా జీర్ణం కాకపోవడం వల్ల కడుపులో గ్యాస్, మంట వస్తుంది.

# పాలు ఎక్కువగా తాగేస్తున్నారా..?



పాలు తాగడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. కానీ సంతృప్త కొవ్వు పరిమాణం చాలా ఎక్కువగా ఉంటే అప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఇటువంటి పాలు ఆరోగ్యానికి చాలా హానికరం. ఆరోగ్యకరమైన ఆహారం మనిషిని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఫిట్‌గా ఉండాలంటే మంచి డైట్ అవసరమని వైద్యులు కూడా సలహా ఇస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారం కోసం పాలు కూడా ఉత్తమ మూలంగా పరిగణించబడుతుంది. ఇందులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇతర పోషకాలు కూడా ఉన్నాయి. అయితే పాలు తాగడం ఆరోగ్యానికి ప్రమాదకరం కాబట్టి ఖచ్చితంగా ఇక్కడ ఆలోచించాల్సిన విషయమే. దీనిపై శాస్త్రవేత్తలు కూడా హెచ్చరిస్తున్నారు. ఎలాంటి పాలు కూడా గుండె జబ్బును కలిగిస్తాయో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. పాలతో సహా పాల ఉత్పత్తులను తీసుకోవడం వల్ల గుండె జబ్బులు వస్తాయని బ్రిస్టల్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేస్తున్న శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అంతే కాదు ఎముకలకు సంబంధించిన వ్యాధులు వచ్చినప్పుడు కూడా పాలు తాగకుండా ఉండాలి. ఎందుకంటే ఇది ఎముకల బలహీనతను పెంచుతుంది. అదే సమయంలో కొన్ని ఆహారాలు సయాటికా నొప్పిని ప్రేరేపిస్తాయి. ఈ ఆహారాలలో పాల ఉత్పత్తులు కూడా ఉన్నాయి. ఇన్‌ఫ్లమేషన్ సమస్య: ఎవరికైనా శరీరంలో మంటకు సంబంధించిన వ్యాధి ఉంటే అతను పాలు తాగకుండా ఉండాలి. ఇది కాకుండా కాలేయ సమస్యల విషయంలో పాలకు దూరంగా ఉండండి. ఇలా కొవ్వు కాలేయం లేదా కాలేయ వాపు సమస్య, మూత్రపిండాల సమస్య వంటి సందర్భాల్లో పాలను నివారించండి. PCOS, జీర్ణవ్యవస్థ పనిచేయకపోవడం వంటి సందర్భాల్లో కూడా పాలు, దాని ఉత్పత్తులను తినవద్దు. పాలు, మిల్క్‌షేక్‌లలో పెద్ద మొత్తంలో సంతృప్త కొవ్వు ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఇది ఆరోగ్యానికి చాలా హానికరం. గుండె రక్తనాళాలపై అధ్యయనం చేశామన్నారు.

సంతృప్త కొవ్వు అధికంగా ఉండే పాల ఉత్పత్తులను తీసుకోవడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని తేలింది.

# వ్యాధులను దూరం చేసే దివ్యౌషధం..



మునగకాయలు, మునగ ఆకుల్లో అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ముఖ్యంగా మునగాకు తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇవి జీవక్రియను పెంచుతాయి.. ఇంకా శరీరంలోని రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తాయి.. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో మునగ ఆకు నీటిని లేదా రసం తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోతాయి. జుట్టు రాలడం, రక్తహీనత, కీళ్లనొప్పులు, థైరాయిడ్, ఉబ్బసం, బలహీనమైన రోగనిరోధక శక్తి, మధుమేహం, బరువు తగ్గడం వంటి వ్యాధులకు మునగ ఆకులు ఉపయోగపడతాయని ఆయుర్వేదంలో పేర్కొన్నారు. మునగాకు రసం, లేదా నీటిని తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకోండి..మునగ చెట్టును ఆయుర్వేదంలో ఔషధ మొక్కగా పరిగణిస్తారు. ఇది అనేక వ్యాధుల చికిత్సలో ఉపయోగించబడుతుంది. ఇందులో క్యారెట్ కంటే 10 రెట్లు ఎక్కువ విటమిన్ ఎ ఉంటుంది. పాల కంటే 17 రెట్లు ఎక్కువ కాల్షియం, నారింజ కంటే ఏడు రెట్లు ఎక్కువ విటమిన్ సి, అరటిపండ్ల కంటే 15 రెట్లు ఎక్కువ పొటాషియం, పెరుగు కంటే 25 రెట్లు ఎక్కువ ఐరన్, 9 రెట్లు ఎక్కువ ప్రోటీన్లను కలిగి ఉంటుంది.మునగాకును తీసుకోవడం వల్ల తల్లులలో తల్లి పాల ఉత్పత్తి పెరుగుతుంది. ఆర్థరైటిస్ వంటి మస్క్యులోస్కెలెటల్ నొప్పి నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. ఇది శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది.. శరీరంలోని వాపును తగ్గిస్తుంది. ఇందులోని పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తాయి. క్యాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల ఎముకలకు బలం చేకూరుతుంది. మునగాకు నీరు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది అనేక వ్యాధుల నుండి రక్షిస్తుంది. మునగాకు రసంలో యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు, విటమిన్లు A, C, E, కాల్షియం, పొటాషియం, బీటా కెరోటిన్ పుష్కలంగా ఉన్నాయి. ఇది అనేక ఇన్ఫెక్షన్ల నుండి దూరంగా ఉంచుతుంది. మునగాకు హిమోగ్లోబిన్‌ను పెంచడానికి సహాయపడుతుంది. మీరు త్వరగా బరువు తగ్గాలనుకుంటే మునగాకు నీరు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు మునగాకు నీరు చాలా మేలు చేస్తుంది. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. ఉదయాన్నే పరగడుపున పచ్చి ఆకులతో కూడిన నీటిని తీసుకుంటే మధుమేహం వచ్చే ప్రమాదం తగ్గుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

# బరువు పెరగాలని చూస్తున్నారా..?



మీరు కూడా సన్నబడటం వల్ల ఇబ్బంది పడుతున్నారా? మీరు కూడా బరువు పెరగాలనుకుంటున్నారా? అయితే ఈ కథనం మీ కోసమే. బరువు పెరగడం ఎంత కష్టమో బరువు తగ్గడం కూడా అంతే కష్టం. ప్రజలు బరువు పెరగడానికి అనేక రకాల ప్రోటీన్ పౌడర్లను వాడుతుంటారు. కానీ అది వారి ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అయితే మీ ఆహారంలో కొన్ని పండ్లను చేర్చుకోవడం ద్వారా మీరు మీ బరువును ఆరోగ్యకరమైన రీతిలో పెంచుకోవచ్చు. ఆ పండ్లు ఏవో తెలుసుకుందాం. బరువు పెరగడం విషయానికి వస్తే ప్రజలు తరచుగా అరటిపండ్లను తినమని సిఫార్సు చేస్తారు. అయితే ఇది ఎందుకు అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఎందుకంటే అరటిపండ్లలో ఫైబర్, విటమిన్లు, కార్బోహైడ్రేట్లు, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఒక అరటిపండులో దాదాపు 105 కేలరీలు ఉంటాయి. దీని వినియోగం శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. మామిడి పండు తినడానికి ఎవరు ఇష్టపడరు? వేసవి కాలంలో ఎక్కువగా తినే పండు మామిడి. బరువు పెరగడంలో సహాయపడుతుంది. ఫైబర్, అనేక విటమిన్లు మామిడిలో ఉన్నాయి. ఒక మామిడికాయలో దాదాపు 150 కేలరీలు ఉంటాయి. ఇది జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. మీరు కూడా బరువు పెరగాలని ఆలోచిస్తున్నట్లయితే అవకాడో మంచి ఎంపిక. ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వు, విటమిన్ కె, పొటాషియం ఈ పండులో ఉన్నాయి. అంతే కాకుండా ఇందులో అనేక పోషకాలు కూడా లభిస్తాయి. ఒక అవకాడోలో దాదాపు 322 కేలరీలు ఉంటాయి. కొబ్బరి క్రీమ్ రుచిలో మాత్రమే కాదు. ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఇందులో 283 కేలరీలు ఉంటాయి. కొబ్బరి క్రీమ్ ఆరోగ్యకరమైన కొవ్వులు, మీడియం చైన్ ట్రైగ్లిజరైడ్స్ మంచి మూలం. ఇది బరువు పెరగడంలో సహాయపడుతుంది. ఖర్జూరం తినడం వల్ల శరీరానికి శక్తి వస్తుంది. 100 గ్రాముల ఖర్జూరంలో దాదాపు 282 కేలరీలు ఉంటాయి. అంతే కాదు ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు, మినరల్స్, ఫైబర్, పొటాషియం బరువు పెరగడానికి సహాయపడుతుంది.

# ఈ పండ్లు తింటే అధిక బరువు పెరగరు?



యాపిల్ పండ్లలో ఫైబర్ అనేది సమృద్ధిగా ఉంటుంది. అందుకే వీటిని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు.అందువల్ల అధిక బరువు ఈజీగా తగ్గేందుకు యాపిల్ పండ్లు కూడా ఎంతగానో ఉపయోగపడతాయి.ఇంకా అలాగే కివి పండ్లు కూడా సులభంగా బరువును తగ్గించగలవు. ఈ పండ్లలో విటమిన్లు సి ఇంకా కె ఉంటాయి. ఇవి జీర్ణక్రియను ఈజీగా మెరుగు పరుస్తాయి. అందువల్ల మెటబాలిజం అనేది మెరుగుపడుతుంది. దాని ఫలితంగా క్యాలరీలు కూడా చాలా సులభంగా ఖర్చవుతాయి. దీంతో కొవ్వు ఈజీగా కరిగి బరువు తగ్గుతారు. ఇలా కివి పండ్లను తింటున్నా కూడా ఈజీగా బరువు తగ్గవచ్చు.స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు రాస్ప్ బెర్రీల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. ఇవి బరువును కూడా చాలా సులభంగా తగ్గిస్తాయి. ఇంకా అదే విధంగా బరువు తగ్గేందుకు ప్రతి రోజూ గ్రేప్ ఫ్రూట్‌ను కూడా మీరు తినవచ్చు.దీంట్లోనే బరువును తగ్గించే చాలా గుణాలు ఉంటాయి. ఇంకా అలాగే రోజూ నారింజ పండ్లను తింటున్నా కూడా బరువు తగ్గడం తేలికవుతుంది. దీంతోపాటు అరటి పండ్లు, ప్యాషన్ ఫ్రూట్, స్టోన్ ఫ్రూట్ తదితర పండ్లను తరచూ తింటున్నా కూడా సులభంగా బరువు తగ్గుతారు. ఈ పండ్లను తింటే అధిక బరువు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది.అధిక బరువు ఈజీగా తగ్గడానికి పుచ్చకాయలను మనం ఆహారంలో భాగం చేసుకోవచ్చు.ఎందుకంటే ఈ పండ్లను తినడం వల్ల మనకు చాలా రకాల ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా వీటిని ప్రతి రోజూ తింటే బరువు తగ్గడం చాలా ఈజీ అవుతుంది. అందుకే పుచ్చకాయలను తినడం వల్ల శరీరానికి చాలా తక్కువ క్యాలరీలనేవి లభిస్తాయి. ఇవి ఎక్కువ సేపు ఉన్నా కూడా ఆకలి వేయకుండా చేస్తాయి. అందువల్ల తక్కువ ఆహారం తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయపడుతుంది. ఇలా పుచ్చకాయలను తినడం వల్ల అధిక బరువు చాలా సులభంగా తగ్గుతారు. ఇలా ఈ పండ్లని తినడం వల్ల కొవ్వు చాలా ఈజీగా కరిగి బరువు కూడా తగ్గుతారు.

# ముఖాన్ని బట్టి మీ ఆరోగ్యం చెప్పొచ్చు!



నేటి చెడు జీవనశైలి కారణంగా ఒక వ్యక్తి అనేక తీవ్రమైన వ్యాధులకు గురవుతాడు. కానీ అనారోగ్యం వచ్చే ముందు మన శరీరం అనేక సంకేతాలను ఇస్తుంది. చాలా సార్లు ముఖం చూడటం ద్వారా కూడా ఒక వ్యక్తి అనారోగ్యంతో ఉన్నాడని తెలుసుకోవచ్చు. మీ ముఖం మీ ఆరోగ్యం గురించి చాలా చెబుతుందని మీకు తెలుసా? ఆరోగ్యం క్షీణించినప్పుడు ముఖం నిర్జీవంగా మారుతుంది. ఇటువంటి పరిస్థితిలో ముఖం మీద ఏ వ్యాధులు కనిపిస్తాయో తెలుసుకుందాం.మీ ముఖం సాధారణం కంటే ఎక్కువ పసుపు రంగులోకి మారినట్లయితే అది కామెర్లు సంకేతం కావచ్చు. శరీరంలో ఎర్ర రక్త కణాల లోపం ఉన్నప్పుడు ఈ వ్యాధి వస్తుంది. ఈ వ్యాధి ఏ వయస్సు వ్యక్తికైనా రావచ్చు. మీ ముఖంలో ఈ సంకేతాలు కనిపిస్తే ఖచ్చితంగా డాక్టర్ వద్దకు వెళ్లి చెకప్ చేయించుకోండి.చలికాలంలో చర్మం పొడిబారడం సాధారణమే కానీ వేసవిలో కాదు. శరీరంలో నీరు లేకపోవడం వల్ల ఇది జరుగుతుంది. ఇది కాకుండా మీ పెదవులు కూడా పగుళ్లు ఉంటే.. అది థైరాయిడ్, మధుమేహం వంటి తీవ్రమైన వ్యాధుల లక్షణం కావచ్చు. ముఖం మీద వాపు సాధారణ ఇన్ఫెక్షన్, చిన్న అనారోగ్యానికి సంకేతం. ఇది కాకుండా కొన్నిసార్లు ఇది మూత్రపిండాల సమస్యలను కూడా సూచిస్తుంది. మీ ముఖంపై అకస్మాత్తుగా పుట్టుమచ్చలు కనిపించి దురద, నొప్పి ఉంటే అది క్యాన్సర్ సంకేతం కావచ్చు. ఇటువంటి పరిస్థితిలో ఖచ్చితంగా ఒకసారి డాక్టర్‌తో మాట్లాడండి. కొన్నిసార్లు ప్రజలు కనురెప్పల ఎగువ లేదా దిగువ భాగంలో పసుపు రంగు గడ్డలను అభివృద్ధి చేస్తారు.

## ఈ పండు యొక్క ప్రయోజనాలు తెలిస్తే. షాక్ అవుతారు.!

మీరు ఫ్యాషన్ ఫ్రూట్ గురించి వినే ఉంటారు. ఈ పండులో విటమిన్లు మరియు ఖనిజాలు యాంటీ ఆక్సిడెంట్లు లాంటి పోషకాలు ఎన్నో సమృద్ధిగా ఉంటాయి.వీటిని ప్రతిరోజు తీసుకోవటం వలన బ్లడ్ షుగర్ కంట్రోల్ లో ఉంటుంది. అలాగే ఊబకాయం లాంటి సమస్యల నుండి కూడా దూరంగా ఉంచుతుంది. ప్రస్తుత కాలంలో కివి, అవకాడో, బ్లూ బెర్రీ లాంటి పండ్ల వినియోగం బాగా పెరిగింది. అలాగే ఈ ఫ్యాషన్ ఫ్రూట్ కూడా బాగా డిమాండ్ పెరిగింది. మరి దీనిని తీసుకోవడం వలన ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో తెలుసుకుందాం.డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు ఫ్యాషన్ ఫ్రూట్ అనేది ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ఇది చాలా తక్కువ గ్లైసోమిక్ కలిగి ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిని పెంచకుండా చేస్తుంది. అంతేకాక దీనిలో ఫైబర్ కూడా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇది శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. అయితే ఈ పండులో పొటాషియం మరియు ఎలక్ట్రోలైట్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండెను ఎంతో ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడతాయి. అంతేకాక దీనిలో ఉన్నటువంటి పీచు చెడు కొలస్ట్రాల్ ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడంలో మేలు చేస్తుంద్భీఖంంఆశీఅ ఖీతీబఱ% : ఈ పండు యొక్క ప్రయోజనాలు తెలిస్తే%౭% షాక్ అవుతారు%౭!

%ఈ పండులో ఉండే పిసెటానా ల్ మరియు సిర్పూసిన్ బి అనే సమ్మేళనం గుండె సమస్యల ప్రమాదాల నుండి కూడా ఉపశమనం కలిగిస్తుంది. ఇది రక్త ప్రసరణను కూడా క్రమబద్ధీకరిస్తుంది.ఈ పండులో యాంటీ ఆక్సిడెంట్ లు కూడా అధికంగా ఉన్నాయి. ఇది బరువును నియంత్రించడంలో కూడా ఎంతో మేలు చేస్తుంది. అయితే వీటిని తీసుకోవడం వలన శరీరంలో జీవక్రియ అనేది ఎంతో వేగంగా జరగటంతో ఆహారం అనేది వేగంగా జీర్ణమై బరువు అనేది కంట్రోల్ లో ఉంటుంది. ఈ పండు అనేది రోగనిరోధక శక్తిని ఎంతగానో పెంచుతుంది. దీనిలో ఉండే విటమిన్ సి, ఏ మరియు బీటా కెరోటిన్ లాంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని కూడా ఎంతో బలంగా చేస్తాయి. ఇది ఎన్నో రకాల వ్యాధుల నుండి కూడా మనల్ని రక్షిస్తుంది%౭

# చిగుళ్లలో నొప్పి ఉందా?



దంతాల తెల్లబడటం కోసం అనేక రకాల సహజ ఆకులు ఉపయోగంలో ఉన్నాయి. ఈ ఆకులను నోరు శుభ్రం చేయడానికి, దంతాల కాంతివంతం చేయడానికి సాంప్రదాయకంగా ఉపయోగించవచ్చు.వేప ఆకులలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి నోటిలోని బ్యాక్టీరియా, శిలీంధ్రాలతో పోరాడటానికి సహాయపడతాయి. తద్వారా దంతాల కావిటీస్, చిగుళ్ల వ్యాధిని నివారిస్తుంది. ఫలితంగా దంతాలు తెల్లగా మారుతాయి.జామున్ ఆకులలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి చిగుళ్ల వాపును తగ్గిస్తాయి. అలాగే నోటి బ్యాక్టీరియాతో పోరాడుతాయి. అలాగే దంతాలు కూడా తెల్లగా మారుతాయి. తులసి ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి నోటిలోని బ్యాక్టీరియాను తగ్గిస్తాయి. తులసి దంతాల నుండి ఉపరితల మరకలను తొలగించడంలో సహాయపడుతుంది. దంతాలు తెల్లగా కనిపించేలా చేస్తుంది.తేజ్ ఆకులను దంతాలను తెల్లగా మార్చడానికి ఉపయోగిస్తారు. ఇది సంపూర్ణ నోటి పరిశుభ్రతకు సహాయపడుతుంది. ఎండిన తేజ్ ఆకులను పౌడర్‌గా రుబ్బుకోవాలి. అందులో నారింజ తొక్కల పొడిని మిక్స్ చేసి పళ్ళు తోముకోవాలి. పుదీనా ఆకుల్లో యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి నోటిలోని బ్యాక్టీరియాను చంపి శ్వాసను ఫ్రెష్ చేస్తాయి. పిప్పరమింట్ ఆయిల్ ఉపరితల మరకలను తొలగించడంలో సహాయపడుతుంది.

దంతాలు తెల్లగా కనిపిస్తాయి. తాజా పుదీనా ఆకులను నమలడం వల్ల దంతాలు, చిగుళ్లు శుభ్రపడతాయి. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

# సినిమా




## గూస్‌బంప్స్ తెప్పించేలా శివం భజే..

టాలీవుడ్ యాక్టర్ అశ్విన్ బాబు హీరోగా నటించిన తాజా చిత్రం శివం భజే అప్సర్ దర్శకత్వం వహించాడు. దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటించగా.. బాలీవుడ్ యాక్టర్ అర్బాజ్ ఖాన్ కీ రోల్ పోషించాడు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ మూవీ ఆగస్టు 1న గ్రాండ్‌గా విడుదలైంది. ఈ మూవీ పాజిటివ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. శివం భజే థియేటర్లలో ప్రతీ ఒక్కరికీ గూస్‌బంప్స్ తెప్పించే ఎక్స్‌పీరియన్స్ అందిస్తుందని మూవీ లవర్స్ అంటున్నారు. మాస్, యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సాగే శివంభజేను డైరెక్టర్ అప్సర్ తెరకెక్కించిన స్టైల్‌పై మూవీ లవర్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. క్లిష్టతరమైన కథను తన రైటింగ్, మేకింగ్ స్టైల్‌తో ఎంగేజింగ్‌గా చూపిండంలో సక్సెస్ అయ్యాడని నెటిజన్లు పేర్కొంటున్నారు. ఈ మూవీ నుంచి భయానకంగా ఉన్న కన్ను లుక్ కనిపిస్తుండగా.. బ్యాక్ డ్రాప్‌లో ఇండియా మ్యాప్ ఉన్న స్టిల్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా కనిపించేదంతా మున్నేత్రుడి మర్మమే అంటూ లాంచ్ చేసిన రామ్ రామ్ ఈశ్వరం సాంగ్ సినిమాపై సూపర్ హైప్ చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. న్యూ ఏజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా కామెడీ, డ్రామా, థ్రిల్లర్ అంశాలతో సాగే ఈ మూవీలో హైపర్ ఆది, సాయిధీన, తులసి, దేవిప్రసాద్, అయ్యప్ప శర్మ తదితరులు కీలక పాత్రలో నటించారు. ఈ మూవీకి వికాస్ బడిస మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.



## అజిత్‌కుమార్-త్రిష డబుల్ హ్యాట్రిక్ మూవీ!

సిల్వర్ స్క్రీన్‌పై కొన్ని కాంబినేషన్లు వస్తున్నాయంటే అంచనాలు భారీగానే ఉంటాయి. అలాంటి క్రేజీ కాంబోలో ఒకటి అజిత్ కుమార్-త్రిష ఇప్పటికే నాలుగు సినిమాల్లో కలిసి నటించిన ఈ ఇద్దరు ప్రస్తుతం విదాముయార్చి లో నటిస్తున్నారని తెలిసిందే. ఏకే 62గా వస్తోన్న ఈ మూవీకి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్నాడు. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ నటిస్తోన్న ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరో ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ ఎవర్ గ్రీన్ పెయిర్ ఆరోసారి జతకట్టబోతుందన్న గాసిప్ ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఏకే 63 చిత్రాన్ని అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో చేస్తున్నాడని తెలిసిందే. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో యాక్షన్ కామెడీ నేపథ్యంలో సినిమా వస్తోన్న విషయం తెలిసిందే. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రంలో కూడా హీరోయిన్‌గా త్రిషనే ఫైనల్ చేశారట. ప్రస్తుతానికి దీనిపై అధికారిక ప్రకటన ఏం రాకున్నా.. ఈ వార్తను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మూవీ లవర్స్. ఇదే నిజమైతే త్రిష-అజిత్‌కుమార్ కలయికలో రాబోతున్న ఆరో సినిమా కానుందన్నమాట. మరి త్రిష టీం రాబోయే రోజుల్లో దీనిపై ఏదైనా అధికారిక అప్‌డేట్ ఇస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. సూర్య మనోజ్ వంగల డైరెక్షన్‌లో త్రిష నటించిన వెబ్ సిరీస్ బృంద ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. క్రైం థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కించిన ఈ తెలుగు వెబ్ ప్రాజెక్ట్ ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం సోనీలివ్‌లో ఇంగ్లీష్ సబ్ టైటిల్స్‌తో తెలుగుతోపాటు హిందీ, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, బంగ్లా భాషల్లో సక్సెస్‌ఫుల్‌గా స్ట్రీమింగ్ అవుతోంది. త్రిష మరోవైపు టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న విశ్వంభరలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుడగా.. షూటింగ్ దశలో



## రెండు అడుగులు వెనక్కి వేస్తే తప్పేంలేదు

"ఈతరం అమ్మాయిలకు గౌరవం చాలా ముఖ్యం. కొందరు అమ్మాయిలను అలుసుగా తీసుకుంటారు. నా ఉద్దేశంలో చదువును బట్టి జ్ఞానం రాదు. మన ఇంట్లో ఉన్న ఆడవాళ్లను గౌరవించేవాళ్లు.. ఎవరినైనా గౌరవించగలరు. తల్లితండ్రులు తమ పిల్లలకు ఈ తరహా సంస్కృతిని నేర్పాలి" అని అంటున్నారు మెగా డాటర్ నిహారిక కొణిదెల. ఆమె నిర్మించిన 'కమిటీ కుర్రాళ్లు' చిత్రం ఆగస్ట్ 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా 'నవ్య'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యక్తిగత, వృత్తిపరమైన విషయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేను చాలా ఎమోషనల్ పర్సన్‌ని. కానీ నా ఎమోషన్స్ బయటకు కనపడనివ్వను. ఇక నాకు ఎమోషనల్ సపోర్టు అంటే మా నాన్నే. చాలామంది నమ్మకపోవచ్చు కానీ.. నాన్న (నాగబాబు) తన విషయంలో ఎమోషనల్‌గా ఉండరు. తాను ప్రేమించే వాళ్లకు ఏదైనా అంటే ఊరుకోరు. నేనూ అంతే. నాన్న తన ఎమోషన్స్‌ను పక్కనపెట్టి నాకు మద్దతు ఇచ్చిన సందర్భాలు ఎన్నో.

**కామెంట్స్ సెక్షన్ చూడను..**

సోషల్ మీడియా ద్వారా మన వ్యక్తిగత జీవితంలోకి కొందరు దూసుకువచ్చేస్తారు. ఇప్పటిదాకా నా మీద అంత ఘోరమైన ట్రోల్స్ రాలేదనుకోండి. ఈ విషయంలో నేను అదృష్టవంతురాలినే. నా దృష్టిలో సోషల్ మీడియాకు రెండు పార్శ్వాలున్నాయి. ఒక పార్శ్వం... చాలా మంచిది. మనకు ఎంతో ఉపకరిస్తుంది. దాన్ని తగినట్లుగా వాడుకోవాలి. ఇక్కడ ఇంకో విషయం చెప్పాలి. నేను ఎప్పుడూ కామెంట్స్ సెక్షన్ చూడను. ఎందుకంటే దానిలో విపరీతమైన నెగిటివిటి ఉండొచ్చు. కొత్త వ్యక్తులు ఇంటికి వచ్చినప్పుడు మనం సర్దుకుపోవాలి. వాళ్లను మన జీవితాల్లోకి ఆహ్వానించాలి. వదిన (లావణ్య త్రిపాఠి) మా ఇంటికి వచ్చినప్పుడు మేము ఆహ్వానించాం. తను చాలా కాలంగా హైదరాబాద్‌లోనే ఉంది. కానీ ఉత్తరాది అమ్మాయి కావడంతో తన అలవాట్లు భిన్నంగా ఉండేవి. వాటికి అనుగుణంగా మేము మార్పులు చేసుకున్నాం.



## దశాబ్దం దాటినా తీరని కష్టాలు

చెక్కు మోసం కేసులో నాలుగు వారాల్లో రూ.1.1 కోట్లను డిపాజిట్ చేయాలని మద్రాస్ హైకోర్టు 'కొచ్చడియాన్' నిర్మాతను ఆదేశించింది. సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన 'కొచ్చడియాన్' యానిమేషన్ చిత్రానికి ఆయన కుమార్తె సౌందర్య దర్శకత్వం వహించారు. మీడియా వన్ గ్లోబల్ ఎంటర్‌టైన్మెంట్ సంస్థ నిర్మించింది. అయితే, సినిమా నిర్మాణం కోసం యాడ్ బ్యూరో అడ్వర్‌టైజింగ్ నుంచి మీడియాన్ సంస్థ రూ.10 కోట్లు రుణంగా తీసుకుంది. ఈ సినిమా విడుదలైన తర్వాత తమిళనాడు రిలీజ్ రైట్స్‌తో పాటు తమిళనాడులోని కలెక్షన్ మొత్తంలో 20 శాతం యాడ్ బ్యూరోకిచ్చేలా రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. అయితే, ఈ అగ్రిమెంట్‌ను ఉల్లంఘించడమే కాకుండా, బ్యాంకు రుణం చెల్లించేందుకు ఇచ్చిన రూ.5 కోట్ల చెక్కు ఉద్దేశపూర్వకంగా నిలిపివేశారంటూ మీడియా వన్ గ్లోబల్ ఎంటర్‌టైన్మెంట్ సంస్థ, డైరెక్టర్ మురళీ మనోహర్‌లపై యాడ్ బ్యూరో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అభిర్‌చంద్ నహర్ చెన్నై అల్లికుళం కోర్టులో పిటిషన్ వేశారు. దీన్ని విచారించిన అల్లికుళం కోర్టు... మురళీ మనోహర్‌కు ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.7.70 కోట్ల నష్టపరిహారం అభిర్‌చంద్‌కు చెల్లించాలంటూ ఆదేశించింది.

## తొలి అడుగులో నేనొక ఇటుక అయితే చాలు



"కెరీర్ ప్రారంభంలో నేను ఎన్నో అవార్డుల కార్యక్రమాల్లో పాల్గొన్నాను. అలాంటి అవార్డు అందుకోవాలనుకున్నాను. కానీ ఇప్పుడు అలా అనుకోవడం లేదు" అని హీరో నాని అన్నారు. 69వ శోభ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్-2024 వేడుకలో ఆయన స్పందించారు. శనివారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన ఫిల్మ్‌ఫేర్ వేడుకలో నాని 'దసరా' చిత్రానికి గాను ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నారు. అనంతరం ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో స్టేజి మీద అవార్డులు అందుకుంటున్న నటీనటులను చూసినప్పుడు ఏదో ఒకరోజు ఆ స్థాయికి వెళ్లాలని బలంగా కోరిక ఉండేది. అయితే, క్రమంగా ఆ కోరిక తగ్గిపోతూ వచ్చింది. అవార్డులపై ఇప్పుడు అంత ఆసక్తి లేదు. ఇప్పుడు నా కోరిక ఏంటంటే.. నా సినిమా దర్శక నిర్మాతలు, టెక్నిషియన్స్, నటీనటులతోపాటు నా నిర్మాణ సంస్థలో పరిచయమైన నూతన నటీనటులు అవార్డులు తీసుకుంటే అందరితోపాటు కూర్చొని చూడాలని అనుకుంటున్నా. ఈ రోజు నేను ఇక్కడికి వచ్చింది అవార్డు గురించి కాదు. శ్రీకాంత్ ఓదెల (దసరా దర్శకుడు), శౌర్యువ్ (హాయ్ నాన్న దర్శకుడు) అవార్డులు అందుకుంటుంటే చూడాలని వచ్చాను. ఉత్తమ పరిచయ దర్శకుల విభాగంలో వారిద్దరూ అవార్డు సొంతం చేసుకోవడం.. వాటిని నేను అందజేయడం అదృష్టంగా భావిస్తున్నా. ఇది నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం. కొత్త టాలెంటెడ్ ఆర్టిస్టులు టెక్నిషియన్స్ ప్రయాణంలో నేనూ పార్ట్ అయితే అది నాకెంతో సంతోషాన్ని ఇస్తుంది. మీ తొలి అడుగులో నేనొక ఇటుకగా మారితే అదే నాకు పెద్ద అవార్డు. అది చాలు నాకు. 2023 నాకెంతో ప్రత్యేకమైనది" అని నాని అన్నారు. అనంతరం ఉత్తమ దర్శకుడిగా అవార్డు అందుకున్న వేణు యెల్దండి మాట్లాడుతూ.. "ఇండస్ట్రీలో అడుగుపెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతోంది. ఎన్నో అవార్డుల ఫంక్షన్లు చూశా. మనం కూడా ఏదో ఒక రోజు తప్పకుండా స్టేజి మీదకు వెళ్లాలి. అవార్డు అందుకోవాలనే ఆసక్తి ఉండేది. ఆ రోజు కోసం ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపా. ఫైనల్‌గా ఆరోజు నా కల సాకారం అయింది" అని అన్నారు.

# 2029లోనూ మేమే వస్తాం

న్యూఢిల్లీ: ఈ ఏడాది మే నెలలోనే లోక్‌సభ ఎన్నికలు–2024 జరిగాయి. ఎన్డీయే కూటమి అధికారాన్ని చేజిక్కించుకుంది. విపక్షాలు గతంతో పోల్చితే పుంజుకున్నప్పటికీ ప్రతిపక్ష పాత్రకే పరిమితమవ్వాల్సి వచ్చింది. ప్రభుత్వం కొలువుదీరి దాదాపు రెండు నెలల పూర్తికావొస్తోంది. అయితే 2029లో జరగబోయే 2029 లోక్‌సభ ఎన్నికల్లో కూడా నరేంద్ర మోదీ దేశానికి నాలుగోసారి దేశ ప్రధాని అవుతారని, ఇక విపక్ష ఇండియా కూటమి ప్రతిపక్షంలోనే కూర్చుంటుందని జోస్యం చెప్పారు. చండీగఢ్‌లో నీటి సరఫరా ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లోనూ ఎన్డీయే కూటమి గెలుస్తుందని, ఇండియా కూటమి విపక్షంలోనే కూర్చుంటుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. చండీగఢ్ లో మణిమజ్ర 24ఐ7 నీటి సరఫరా ప్రాజెక్ట ప్రారంభోత్సవంలో అమిత్ షా ప్రసంగిస్తూ... 2029లోనూ మేమే అధికారంలోకి వస్తాం... మీరు మళ్లీ విపక్షంలోనే ఉండడానికి సిద్ధంగా ఉండండి అని వ్యాఖ్యానించారు.

గత ఎన్నికలతో పోల్చితే ఇటీవలి ఎన్నికల్లో ఎన్డీయే బలం తగ్గడంపై విపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలకు అమిత్ షా పైవిధంగా బదులిచ్చారు. "కొన్ని సీట్లు వచ్చినందుకే గెలిచినట్టు భావించుకుంటున్నారు. గత మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎన్ని సీట్లు వచ్చాయో... అంతకంటే ఎక్కువ సీట్లను బీజేపీ ఇటీవల ఎన్నికల్లో గెలుచుకుందన్న విషయం గుర్తించాలి. ప్రతిపక్ష కూటమి సాధించిన సీట్ల కంటే, ఎన్డీయే కూటమిలోని ఒక పార్టీ (బీజేపీ) సాధించిన సీట్లే ఎక్కువ అని వారికి తెలియడంలేదు. ప్రతిపక్షాలకు చెందిన మిత్రులకు ఓ



విషయం చెబుతున్నాను... ఎన్డీయే సర్కారు ఐదేళ్లు పూర్తి చేసుకోవడమే కాదు... మళ్లీ అధికారంలోకి వస్తుంది. అందుకే విపక్షంలో ఉంటూ సమర్థంగా ఎలా పనిచేయాలో నేర్చుకోండి" అంటూ అమిత్ షా హితవు పలికారు. అంతేకాదు, ప్రతిపక్షాలు ఏదో మాట్లాడుతుంటాయి, అనిశ్చితి సృష్టించాలన్నదే ఆ పార్టీల ప్రయత్నం... మీరు ఆందోళన చెందవద్దు అంటూ బీజేపీ శ్రేణులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

ప్రతిపక్ష పార్టీలు ఏం చెప్పాదలుచుకున్నా ఆందోళన చెందవద్దంటూ బహిరంగ సమావేశానికి హాజరైన కార్యకర్తలకు ఆయన భరోసా ఇచ్చారు. 2029లో కూడా ఎన్డీయే అధికారంలోకి వస్తుందని, నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాని అవుతారని అమిత్ షా ఆశాభావం వ్యక్తం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలలో ప్రతిపక్షాల సీట్లు పెరగడంపై మాట్లాడుతూ.. 'కొంత విజయంతో' ఎన్నికల్లో గెలిచినట్టు భావిస్తున్నారని, కాంగ్రెస్ కంటే బీజేపీ ఎక్కువ సీట్లు గెలుచుకుందని ఆయన ప్రస్తావించారు. గత మూడు ఎన్నికల్లోనూ బీజేపీనే అత్యధిక సీట్లు దక్కించుకుందని పేర్కొన్నారు. "కొంత విజయంతో మేము ఎన్నికల్లో విజయం సాధించేశామని వారు (ప్రతిపక్షాలు) భావిస్తున్నారు. గత మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే బీజేపీకి ఎక్కువ సీట్లు వచ్చాయని వారికి తెలియదు" అని అమిత్ షా విమర్శించారు. అనిశ్చితిని సృష్టించాలని భావిస్తున్న వ్యక్తులు ప్రభుత్వం నడవదంటూ పదే పదే వ్యాఖ్యానిస్తున్నారని విమర్శంచారు.

**ప్రతిపక్షాలకు అమిత్ షా సూచన ఇదే..**

ప్రతిపక్షంలో ఉండి సమర్థవంతంగా పని చేయడం నేర్చుకోండంటూ విపక్షాల ఇండియా కూటమికి అమిత్ షా సలహా ఇచ్చారు. తమ ప్రభుత్వం ఐదేళ్ల అధికారాన్ని పూర్తి చేసుకుంటుందని, తదుపరి అధికారం కూడా తమదేనని ప్రతిపక్ష మిత్రులకు చెప్పాలనుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షంలో కూర్చోవడానికి సిద్ధంగా ఉండాలని, ప్రతిపక్షంలో సమర్థవంతంగా పనిచేయడం నేర్చుకోండంటూ ఆయన వ్యాఖ్యానించారు. కాగా లోక్‌సభ ఎన్నికలు –2024లో బీజేపీ 240 సీట్లు గెలుచుకుంది. 2019లో ఒంటరిగా 303 సీట్లు సాధించిన ఆ పార్టీ ఈసారి గణనీయ సంఖ్యలో స్థానాలను కోల్పోయింది. దీంతో ప్రస్తుత ప్రభుత్వం ప్రధానంగా జేడీయూ, టీడీపీ మిత్రపక్షాలపై ఆధారపడింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో అంచనాలకు మించి 99 స్థానాలు దక్కించుకుంది. 2019లో 52 స్థానాలకే పరిమితమవ్వగా ఈసారి గణనీయంగా పుంచుకుంది.

## వక్ఫ్ బోర్డ్ స్వయం ప్రతిపత్తిని తొలగించేందుకు మోదీ సర్కార్ కుయుక్తులు




వక్ఫ్ బోర్డ్ చట్టాన్ని సవరించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నద్ధమవుతున్న వార్తలపై ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ స్పందించారు. వక్ఫ్ బోర్డు స్వయం ప్రతిపత్తిని తొలగించి దాన్ని తమ చెప్పుచేతల్లోకి తీసుకోవాలని మోదీ సర్కార్ యోచిస్తోందని ఆరోపించారు. వక్ఫ్ బోర్డు వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలని కేంద్రం భావిస్తున్నదని అన్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఔన్నత్యం, హక్కులకు భిన్నంగా పార్లమెంట్‌లో వెల్లడించని విషయాలపై మీడియాకు సమాచారం అందిస్తున్నదని ఓవైసీ మండిపడ్డారు. మీడియా కథనాల ప్రకారం వక్ఫ్ బోర్డు స్వయం ప్రతిపత్తిని మోదీ ప్రభుత్వం తొలగించాలని యోచిస్తోందని వెల్లడవుతున్నదని చెప్పారు. బీజేపీ తొలి నుంచీ ఈ బోర్డులకు, వక్ఫ్ ఆస్తులకు వ్యతిరేకమని, కాషాయ పాలకులు హిందుత్వ అజెండాపై పనిచేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టానికి సవరణలు చేపడితే నిర్వహణ పరమైన ఇబ్బందులు ఎదురవుతాయని వక్ఫ్ బోర్డు ప్రభుత్వం నియంత్రణలోకి వెళ్లిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు స్వతంత్ర ప్రతిపత్తి దెబ్బతింటుందని పేర్కొన్నారు. వివాదాస్పద ఆస్తులు ఏమైనా ఉంటే బీజేపీ పాలకులు, సీఎంలు వాటిపై సర్వే చేయిస్తామని చెబుతారని, ఆపై వీరి సర్వే ఎటు దారితీస్తుందనేది తెలిసిన విషయమేనని పేర్కొన్నారు. దేశంలో ఎన్నో దర్గాలు అసలు దర్గాలు, మసీదులు కాదని బీజేపీ–ఆరెస్సెస్ చెబుతున్నాయని అన్నారు. న్యాయవ్యవస్థ అధికారాలను కార్యనిర్వాహకవర్గం లాగేసుకునేందుకు ప్రయత్నిస్తోందని ఓవైసీ దుయ్యబట్టారు. కాగా, వక్ఫ్ చట్టానికి సవరణలు తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోందని వార్తలు వెల్లడయ్యాయి. కాగా, రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఈ చట్టానికి దాదాపు 40 సవరస్త్రణలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నద్ధమవుతున్నదని చెబుతున్నారు.

## తమిళనాడు బీజేపీలో పెను మార్పులు




**చెన్నై:** తమిళనాడు భారతీయ జనతా పార్టీలో పెను మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఆ పార్టీకి చెందిన జిల్లా అధ్యక్షుల్లో 20 మందిని మార్చేందుకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అన్నామలై నిర్ణయించారు. ఇటీవల ఆయన ఢిల్లీకి వెళ్ళిన ఆయన... అక్కడ పార్టీ పెద్దలతో వివిధ అంశాలతో పాటు పార్టీ బలోపేతంపై సుధీర్ఘంగా చర్చించి, మళ్ళీ రాష్ట్రానికి చేరుకున్నారు. అయితే 2026 అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే దిశగా చర్యలు చేపట్టనున్నారు. ఇందులోభాగంగా ఆ పార్టీకి ఉన్న 66 మంది జిల్లా అధ్యక్షుల్లో 20 మందిని మార్చాలని ఆయన భావిస్తున్నారు. కాగా, ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ పోటీ చేసిన స్థానాల్లో ఒక సీటులో కూడా గెలవలేదు. కానీ, 12 స్థానాల్లో రెండో స్థానంలో నిలిచింది. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అసెంబ్లీ సీట్లను గెలుచుకోవాలన్న తలంపులో ఆయన ఉన్నారు. ఆ దిశగా పార్టీ శ్రేణులను ఇప్పటి నుంచే సంసిద్ధులను చేయనున్నారు.

## లాలూ, నితీష్, బీజేపీ నుంచి బిహారీలకు విముక్తి




జన్ సురాజ్ మిషన్‌పై ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ 2న ప్రశాంత్ కిషోర్ రాజకీయ పార్టీని స్థాపించడం లేదని, కోటి మంది బిహార్ ప్రజలు తమ పిల్లల భవితవ్యం కోసం, 30 ఏండ్ల లాలూ, నితీష్, బీజేపీల పాలనకు పాతరేసేందుకు నూతన పార్టీతో ముందుకొస్తారని స్పష్టం చేశారు. ఈ పార్టీల నుంచి బిహారీలకు విముక్తి ప్రసాదించడమే జన్ సురాజ్ లక్ష్యమని తెలిపారు. ప్రశాంత్ కిషోర్ పాత్ర గతంలో మాదిరే ఉంటుందని చెప్పారు. కోటి మంది బిహారీలు పార్టీ ఏర్పాటు చేసేందుకు ఏకమవడం ఇదే తొలిసారని ఆయన పేర్కొన్నారు. కాగా, ప్రముఖ రాజకీయ స్ట్రాటజిస్ట్ ప్రశాంత్ కిషోర్ 'జన్ సురాజ్ అభియాన్' రాజకీయ పార్టీగా మారేందుకు ముహూర్తం ఖరారైంది. అక్టోబర్ 2న జన్ సురాజ్ ఆవిర్భవించనుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు యుద్ధప్రాతిపదక సాగుతున్నాయి. పార్టీ ఏర్పాటు దిశగా ఎనిమిది రాష్ట్ర స్థాయి సమావేశాలను జన్ సురాజ్ నిర్వహించనుంది. ఈ సమావేశాల తేదీల వివరాలు కూడా త్వరలో ఖరారు కానున్నాయి. బీహార్ వ్యాప్తంగా 1.5 లక్షల మందిని సమీకరించాలని ప్రశాంత్ కిషోర్ సారధ్యంలోని జన్ సురాజ్ నిర్ణయించింది.

## ఆక్రమణలు తొలగించిన మహిళా అధికారిణి.. బెదిరించిన మంత్రి



**కోల్‌కతా:** ఆక్రమణలు తొలగించిన మహిళా అధికారిణిని మంత్రి బెదిరించారు. పేదల షాపులు తొలగింపుపై ఆమెను దుర్భాషలాడారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆ మంత్రిపై చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష పార్టీ డిమాండ్ చేసింది. పశ్చిమ బెంగాల్‌లోని పూర్బా మేదినీపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తాజ్‌పూర్‌లోని సముద్ర తీరానికి సమీపంలోని అటవీ శాఖ భూమిలో కొన్ని షాపులను అక్రమంగా ఏర్పాటు చేశారు. సముద్రానికి చాలా దగ్గరగా, ప్రమాదకర స్థితిలో ఉన్న అక్రమ షాపులను శుక్రవారం రాత్రి తొలగించారు. కాగా, ఆ వ్యాపారుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న మంత్రి అఖిల్ గిరి, శనివారం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్రమ షాపులను తొలగించడంపై మహిళా ఫారెస్ట్ రేంజర్ మనీషా సాహుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా అక్రమ నిర్మాణాలను వదిలేసి పేదలకు చెందిన షాపులను మాత్రమే తొలగించారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా మహిళా అధికారిణిని దుర్భాషలాడటంతోపాటు బెదిరించారు. మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బెంగాల్ బీజేపీ దీనిని ఎక్స్‌లో షేర్ చేసింది. మహిళా అధికారిణిని తిట్టడంతోపాటు బెదిరించిన మంత్రి అఖిల్ గిరిపై సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? అని ప్రశ్నించింది. ఆయనను అరెస్ట్ చేసి జైలులో పెట్టాలని డిమాండ్ చేసింది.

## ఆలయం పక్కనున్న గోడ కూలి.. 9 మంది పిల్లలు మృతి



**భోపాల్:** ఆలయం పక్కనున్న గోడ కూలడంతో 9 మంది పిల్లలు మరణించారు. మరి కొందరు చిన్నారులు గాయపడ్డారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. షాపూర్‌లోని హర్దౌల్ బాబా దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులు శివలింగాలు తయారు చేస్తుండగా ఆలయం పక్కనే ఉన్న పురాతన ఇంటి గోడ కూలింది. కాగా, ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు, అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో సహాయక కార్యక్రమాలు చేపట్టారు. జేసీబీతో గోడ శిథిలాలు తొలగించారు. ఈ సంఘటనలో 9 మంది పిల్లలు మరణించారు. మరి కొందరు చిన్నారులు గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులంతా పది నుంచి 15 ఏళ్ల వయస్సున్న పిల్లలని అధికారులు తెలిపారు. ఆలయం పక్కనున్న ఇల్లు సుమారు 50 ఏళ్ల నాటిదని చెప్పారు. భారీ వర్షాల కారణంగా ఆ ఇంటి పురాతన గోడ కూలిందని వివరించారు. మరోవైపు ఈ సంఘటన తనకు బాధ కలిగించిందని మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ తెలిపారు. పిల్లలను కోల్పోయిన కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 4 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.

## యామినీ కృష్ణమూర్తి ప్రావీణ్యం, అంకితభావం తరతరాలకు స్ఫూర్తిదాయకం: ప్రధాని నరేంద్ర మోదీ



**నిన్న ఢిల్లీలో కన్నుమూసిన ప్రఖ్యాత నాట్యకారిణి యామినీ కృష్ణమూర్తి**

**ఆమె ఇక లేరన్న వార్త తెలిసి ఎంతో బాధపడ్డానన్న ప్రధాని మోదీ**

**దేశ సాంస్కృతిక యవనికపై చెరగని ముద్రవేశారని వెల్లడి**

దేశం గర్వించదగ్గ నాట్య కళాకారిణి యామినీ కృష్ణమూర్తి నిన్న సాయంత్రం ఢిల్లీలో కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆమె మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. డాక్టర్ యామినీ కృష్ణమూర్తి తుదిశ్వాస విడిచారన్న వార్త తెలిసి ఎంతో బాధపడ్డానని వెల్లడించారు. భారత శాస్త్రీయ నృత్యంలో ఆమె ప్రావీణ్యం, కళపై ఆమెకున్న అంకితభావం తరతరాలకు స్ఫూర్తిదాయకం అని కీర్తించారు. దేశ సాంస్కృతిక యవనికపై చెరగని ముద్ర వేశారని కొనియాడారు. మన ఘనతర వారసత్వాన్ని మరింత సుసంపన్నం చేయడానికి అవిరళ కృషి చేశారని మోదీ వివరించారు. ఆమె కుటుం బానికి, అభిమానులకు సంతాపం తెలియజేసు కుంటున్నానని పేర్కొన్నారు.

## గవర్నర్ ఆ రాజ్యాంగానికి అనుగుణంగా విధులను నిర్వర్తించాలి



భారతదేశంలో గవర్నర్ల వ్యవస్థపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న కీలక వ్యాఖ్యలు చేశారు. గవర్నర్లు చేయాల్సిన పనులు కాకుండా చేయకూడని పనులు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. క్రియాశీల పాత్ర పోషించాల్సి వచ్చినప్పుడు నిష్క్రియంగా ఉంటారని అన్నారు. సుప్రీంకోర్టులో గవర్నర్ల అంశంపై ప్రస్తుతం నడుస్తున్న కేసులు విచారకరం అని పేర్కొన్నారామె. తాజాగా బెంగళూరులో జరిగిన సదస్సులో పాల్గొన్న జస్టిస్ నాగరత్న కీలక అంశాలపై ప్రసంగించారు. గవర్నర్ల తటస్థత గురించి రాజ్యాంగ సభ చర్చలలో జి దుర్గాబాయి చేసిన వ్యాఖ్యలను ఉటంకించిన జస్టిస్ నాగరత్న.. 'గవర్నర్‌ను పార్టీ రాజకీయాలకు అతీతంగా, వర్గాలకు అతీతంగా ఉంచడమే పాలకవర్గం బాధ్యత. పార్టీ వ్యవహారాలకు లోబడి గవర్నర్ వ్యవస్థ ఉండకూడదు' అని అన్నారు.

గవర్నర్ల తీరుపై జస్టిస్ నాగరత్న ఆందోళన వ్యక్తం చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది మార్చిలో నల్సార్ యూనివర్సిటీలో చేసిన ఉపన్యాసంలోనూ ఆమె ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. 'ఒక రాష్ట్రానికి సంబంధించి బిల్లులను ఆమోదించడంలో లేదా వాటిపై అభిప్రాయాన్ని తెలియజేయడంలో గవర్నర్లు ఆలస్యం వహిస్తున్నారని, నిర్లక్ష్యం వహిస్తున్నారనే వ్యాజ్యాలు కోర్టుల్లో అధికమవుతున్నాయి. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న గవర్నర్.. ఆ రాజ్యాంగానికి అనుగుణంగా తమ విధులను నిర్వర్తించాలి. తద్వారా న్యాయస్థానాల్లో ఇలాంటి వ్యాజ్యాలు తగ్గుతాయి. రాజ్యాంగం ప్రకారం వారి విధులను వారు నిర్వర్తించాలని చెప్పే సమయం ఆసన్నమైంది' అని జస్టిస్ నాగరత్న అన్నారు. పలు రాష్ట్రాల శాసన సభలు ఆమోదించిన బిల్లులకు గవర్నర్లు ఆమోదం తెలిపేందుకు నిరాకరించడంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో జస్టిస్ నాగరత్న చేసిన వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ఇటీవల కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు తమ గవర్నర్‌లు చాలా నెలలుగా బిల్లులకు ఆమోదం తెలుపడం లేదని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. వీటిని స్వీకరించిన ధర్మాసనం.. నోటీసులు జారీ చేసింది. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌కు సంబంధించిన మరో పిటిషన్‌లో.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 361 ప్రకారం గవర్నర్‌కు మినహాయింపు పరిధిని పరిశీలించడానికి కూడా సుప్రీంకోర్టు అంగీకరించింది. తెలంగాణ, పంజాబ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల గవర్నర్లు బిల్లులపై చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారని గతంలో సుప్రీంకోర్టు విమర్శించింది. ముఖ్యమంత్రి సిఫార్సు చేసినా మంత్రి పదవి ఇవ్వడానికి నిరాకరించినందుకు తమిళనాడు గవర్నర్‌పై కూడా సుప్రీంకోర్టు ఫైర్ అయింది.

## రాహుల్‌ని అరెస్ట్ చేస్తే దమ్ముందా.. బీజేపీకి సవాల్ విసిరిన కాంగ్రెస్ నేత



**ఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఈడీ టార్గెట్ చేసిందని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్న వేళ.. కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు బీజేపీకి సవాల్ విసిరారు. ఆ పార్టీ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ ఆదివారం ఢిల్లీలో మాట్లాడుతూ.. రాహుల్‌ని ఈడీ అధికారులు అరెస్ట్ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఆయన్ని అరెస్ట్ చేసే దమ్ముందా అంటూ సవాల్ విసిరారు. అరెస్ట్ చేస్తే బీజేపీ శవపేటికకు అరెస్టే చివరి మేకు అవుతుందని హెచ్చరిం చారు. పార్లమెంటులో చక్రవ్యూహ ప్రసంగం తరువాత దర్యాప్తు సంస్థలు రాహుల్‌పై నిఘా పెట్టాయని ఆయన ఆరోపించారు.

**రాహుల్ ఏమన్నారంటే..**

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనపై దాడులు చేసేందుకు సిద్ధమవుతోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. లోక్‌సభలో 'చక్రవ్యూహం' అంటూ తాను చేసిన ప్రసంగం కేంద్ర ప్రభుత్వ పెద్దలకు నచ్చలేదన్నారు. ఆ ప్రసంగం నేపథ్యంలో త్వరలోనే తనపై ఈడీ దాడులకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. 'ఆ ఇద్దరిలో' ఒకరికి తన చక్రవ్యూహం ప్రసంగం నచ్చలేదని తెలుస్తోం దని, అందువల్లే తనపై దాడులకు సిద్ధమవుతున్నట్లు ఈడీలో పనిచేస్తున్న కొంతమంది తెలిపారని రాహుల్ పేర్కొన్నారు. 'ఈ దాడుల కోసం ఎదురుచూస్తున్నా. చాయ్, బిస్కట్లు సిద్ధంగా ఉంచండి' అని ఈడీ డైరెక్టరేట్ ఖాతాను ట్యాగ్ చేస్తూ రాహుల్ గాంధీ శుక్రవారం తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చలో భాగంగా సోమవారం లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ఆరుగురు వ్యక్తులు దేశం మొత్తాన్ని 'పద్మవ్యూహం'లోకి నెట్టివేస్తున్నారని ధ్వజమెత్తారు. మహాభారతంలోని కీలక ఘట్టమైన పద్మవ్యూహాన్ని, వీరమరణం పొందిన అభిమన్యుడిని ప్రస్తావిస్తూ.. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా తదితరులపై విమర్శలు గుప్పించారు. అయితే, తనపై ఈడీ దాడులు జరగొచ్చన్న రాహుల్ గాంధీ ఆరోపణలను బీజేపీ తిప్పికొట్టింది. వయనాడ్ ఎంపీగా అక్కడ జరిగిన విషాద ఘటనకు బాధ్యత వహించాల్సి వస్తుందనే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తింది.

**చక్రవ్యూహ ప్రసంగం..**

జులై 29వ తేదీన కేంద్ర బడ్జెట్‌పై రాహుల్ గాంధీ సుధీర్ఘ ప్రసంగం చేశారు. మహాభారత కురుక్షేత్ర యుద్ధంలో అభిమన్యుడిని ఆరుగురు వ్యక్తులు చక్రవ్యూహంలో బంధించి చంపారని, తాను కొంచెం పరిశోధన చేసి చక్రవ్యూహాన్ని కనిపెట్టినట్లు రాహుల్ చెప్పారు. చక్రవ్యూహాన్ని పద్మవ్యూహం అని కూడా అంటారు. '21వ శతాబ్దంలో ఒక కొత్త చక్రవ్యూహం ఏర్పడింది. అభిమన్యుడిలా దేశంలోని యువకులు, రైతులు, మహిళలు, చిన్న, మధ్యతరహా వ్యాపారులు ప్రస్తుతం ఆరుగురు వ్యక్తుల కారణంగా నలిగిపోతున్నారు. చక్రవ్యూహంలో ఆరుగురు వ్యక్తులు మోదీ, షా, మోహన్ భగవత్, అజిత్ ధోవల్, ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ' అని రాహుల్ పేర్కొన్నారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net